సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం, 03 డిసెంబర్ 2025
అనంతపురం
శ్రీ సత్యసాయి
పేజీలు 17




# లెక్కలూ.. లెక్క మళ్ళీ తప్పింది!?



కమిషనర్ ఆర్డర్స్‌ను ధిక్కరించి జిల్లా పరిషత్ సీఈవో 21వ తేదీన ఏవోగా ఉత్తర్వులు ఇలా

- జడ్పీలో ఇష్టం వచ్చినట్లుగా సీఈఓ వ్యవహారం

- జడ్పీలో పాతుకు పోయేం దుకు సీఈఓను బుట్టలో..
- పి ఆర్ అండ్ ఆర్ డి కమిషనర్ ఉత్తర్వులు బేఖాతరు
- అవినీతిపరులకు అండగా ఉంటున్నారంటూ బహిరంగ విమర్శలు

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్తు ఆ లెక్కలూ శ్రీనివాస్ చేతిలో చిక్కుకుందా. ఆయన చెప్పిందే ఆ శాఖ ఉన్నతాధికారులు వింటున్నారా. ఇటీవల జరిగిన డిప్యూటీ ఎంపీడీవోల పదోన్నతులు, గత పలువురు ఉద్యోగుల పదోన్నతుల్లో నకిలీ విద్యా ధ్రువపత్రాల దొంగలకు పెద్దపీట వేశారా. అప్పుడు ఇప్పుడు జరుగుతున్న పదోన్నతులలో ఈ లెక్కలు పాత్ర ఏమిటి. గతంలోనే మేజర్ న్యూస్ రెండు కథనాలను అందరికీ అర్థమయ్యేలా ఈ అధికారి గురించి వివరించాము.



**అనంతపురం, మేజర్ న్యూస్**

### మళ్లీ తాజాగా..

లెక్కలూ మళ్లీ లెక్క తప్పిందటా జిల్లా పరిషత్తులో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న లెక్కల్ శ్రీనివాసులకు ఈ ప్రొసీ డింగ్ నంబర్ 2251830/CPR/N1/2023-23, తేదీ. 05-11-2025న కమిషనర్, పిఆర్ అండ్ ఆర్డి, పీవీఎస్ ఐకాన్ గుంటూరు జిల్లా మేరకు జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపా ర్ట్మెంట్ వారు డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి కల్పించారు. అంటే ఈయన తేది: 05-11-2025 నుండే జి ఎస్ డబ్ల్యూ ఎస్ ఆఫీసర్ అయితే జడ్పీ సీఈఓ జి.శివ శంకర్ ను తన గుప్పెట్లో పెట్టుకొని కమిషనర్, పిఆర్ అండ్ ఆర్‌డి తాడేపల్లి వారి ఉత్తర్వులను కూడా బేఖాతరు చేస్తూ లెక్కల్ శ్రీనివాసులు అనే ఒక జడ్పీలోని సీనియర్ అవినీతి పరునికి



డిప్యూటీ ఎంపీడీవో గా నియమిస్తూ కమిషనర్ ఐదో తేధినే ఇచ్చిన ఆర్డర్స్ ఇలా

మిగతా 2లో

## తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి

### జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా డిసెంబర్ 5న నిర్వహించనున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ విజయవంతం కావడానికి అన్ని పాఠశాలల్లో ఏర్పాట్లు పూర్తిచే యాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్ర సాద్ సంబంధిత శాఖ అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల అభ్యాస పురోగతి, హాజరు, ప్రవర్తన, హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల వివరాలను తల్లిదండ్రులకు సమగ్రంగా తెలియజేయ డం, అలాగే పాఠశాలాభివృద్ధిలో సమాజ పాత్రను మరింత బలోపేతం చేయడం ముఖ్య లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, కేజీబీవిలు, ఏపిఎంఎస్, ఏపీఆర్ఇఐఎస్ పాఠశాలల్లో ఈ సమావేశం నిర్వహించబడుతుందన్నారు. ప్రతి పాఠశాలకు హెడ్‌మాస్టర్ ప్రధాన బాధ్యత వహిస్తారని, మండల స్థాయిలో ఎంఈఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. తల్లిదండ్రులకు ఆహ్వాన పత్రాలు పంపిణీ చేయడం, పాఠశాలల్లో శానిటేషన్, తాగునీరు, సీటింగ్, మైక్ సిస్టమ్, అలంకరణలు, రిసెప్షన్ కౌంటర్లు వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా చేపట్టాలన్నారు. విద్యార్థుల అభ్యాస కార్యకలా పాలు చదవడం, వ్రాయడం,

మిగతా 2లో



## అభివృద్ధి పథంలో గుంతకల్లు రైల్వే లోకో షెడ్...

**రానున్న రోజుల్లో మరింత పెరుగనున్న విద్యుత్ రైలు ఇంజన్‌లు ...**

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:

నిత్యం కరువుకాటకాలతో తల్లడిల్లే రాయలసీమలో ఆరు దశాబ్దాలక్రితం ఏర్పాటు చేసిన మీటర్ గేజ్ డీజిల్ ఇంజన్ ల నిర్వహణ నిమిత్తం ఏర్పాటు చేసిన డీజిల్ షెడ్ కాలానుగుణంగా వచ్చిన మార్పులతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోంది. నేపథ్యం: నాటిఆంగ్లేయులు తమ వాణిజ్య, వర్తక, వ్యాపార అవసరాల నిమిత్తం మర్మాగోవా- బందరు ( మచిలీపట్నం) మధ్య మీటర్ గేజ్ రైలు మార్గాన్ని

మిగతా 2లో

## రెండో రోజు ప్రజా దర్బార్‌లో మంత్రి కేశవ్‌కు వినతుల విలువ

### నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి

**ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం**

**రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్**



ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న రాష్ట్ర ఆర్థిక మంత్రి కేశవ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : నియోజకవర్గ కేంద్రం ఉరవకొండ తెదేపా కార్యాలయంలో వరుసగా రెండో రోజు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళ వారం నియోజకవర్గ కేంద్రం, జిల్లా నలమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై మంత్రి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందని చెప్పారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ప్రజా దర్బార్ లో వచ్చిన వినతుల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోంద న్నారు. తమ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజల సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి, ఎలాంటి ఆలస్యం లేకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ తహాసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలు అణిచివేయాలి..

### నిబద్ధతతో విధులు నిర్వర్తించండి. : జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

**ధర్మవరం టూ టౌన్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్**

**పోలీసుస్టేషన్లు, రికార్డుల నిర్వహణ,పెండింగ్ కేసుల పై లోతుగా పరిశీలన...సమీక్ష**

ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్: పట్టణంలోని టూ టౌన్ సర్కిల్ పోలీస్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ , లాకప్ గది, రిసెప్షన్ కౌంటర్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, లాంగ్ పెండింగ్ కేసులు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహిళ డెస్క్ ను పరిశీలించి మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళల నుంచి వస్తున్న ఫిర్యాదులు వాటి యొక్క వివరాలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చూడాలని ఆదేశించారు.పట్టుబడిన వాహానాలు

మిగతా 2లో

మిగతా 2లో

## కుంటుమారమ్మకు ప్రత్యేక పూజలు



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: మండల పరిధిలో మల్లాపురం గ్రామ సమీపంలో వెలసిన వెలసిన కుంటూ మారమ్మకు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్తీక మాసం సందర్భంగా అమ్మవారికి తెల్లవారు జామున అమ్మవారి విగ్రహానికి జలాభిషేకం తైలాభిషేకం గంగాభిషేకం నిర్వహించి పూలమాలలతో అలంకరించారు అనంతరం పూజలు నిర్వహించే మహా మంగళారతులు అందించి భక్తాదులకు తీర్థప్రసాదాలు వినియోగించారు ఈ సందర్భంగా అమ్మవారికి దర్శించుకునేందుకు కర్ణాటక కు సంబంధించి చుట్టుపక్కల గ్రామాల నుండి బళ్ళారి నగరం నుండి రాయదుర్గం పట్టణం నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

## తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అర్థం చేసుకోవడం, సంఖ్యలు, లెక్కల ప్రాథమిక నైపుణ్య **(Foundational Literacy & Numeracy)** కార్యక్రమాలు, లైబ్రరీ, సైన్స్, స్పోర్ట్స్ కిట్‌ల ప్రదర్శనలు కూడా తల్లిదండ్రులకు చూపాలని సూచించారు. ప్రతి తరగతి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో ప్రత్యక్షంగా మాట్లాడి విద్యార్థుల పురోగతిని వివరించడంతో పాటు, ఇంటి అభ్యాసానికి తల్లిదండ్రుల సహకారం ఎంత అవసరమో వివరించాలని కలెక్టర్ ఆదేశించారు. సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఎస్‌ఎంసి సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులను పాఠశాల స్థాయిలో మాత్రమే ఆహ్వానించాలని, వాట్సాప్ గ్రూపులు, గ్రామ ప్రకటనలు, విద్యార్థుల ద్వారా సమాచారాన్ని పంపించడం ద్వారా ఎక్కువ మంది తల్లిదండ్రుల హాజరును నిర్ధారించాలన్నారు. జిల్లాలో విద్యా ప్రమాణాలను పెంచడం, విద్యార్థుల అభ్యాసాన్ని బలోపేతం చేయడం, తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంచడం దిశగా ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనం చేకూర్చుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## అసాంఘిక కార్యకలాపాలు అణిచివేయాలి..

▸▸ మొదటి పేజీ తరువాయి

వాటి యొక్క కేసుల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటేన్ చేసే ప్రతీ రికార్డును సమీక్షించారు. అనంతరం టూ టౌన్ సర్కిల్ పరిధిలో ఉన్న పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్నారు. స్థానిక ఎన్నికల రాబోతున్న తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ఫ్యాక్షన్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక... మట్కా గుట్కా, పేకాట, క్రికె ట్ బెట్టింగ్, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పనిచేయాలని సూచించారు. అవినీతికి తావులేకుండా అంకితబావంతో ప్రజలకు సేవ చేయాలన్నారు. సిబ్బంది విధులు వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానన్నారు. ఈ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీతో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ టూ టౌన్ సిఐ రెడ్డప్ప, సీసీ చిరంజీవి, ఎస్ఐ వెంకటరాముడు సిబ్బంది ఉన్నారు.

## కరక ముక్కలలో ప్రాపర్టీ కార్డుల పంపిణీ



విడపనకల్లు, మేజర్ న్యూస్ : లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి అభ్యంతరాలను సరిదిద్దిన తర్వాతే ప్రాపర్టీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఎంపీడీవో రాధాకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో సత్యబాబు, ఏవో భాస్కర్ బాబు తెలిపారు. మండలంలోని కరకముక్కల పంచాయతీలో మంగళవారం స్వామిత్వ గ్రామసభ ఎంపీడీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో స్వామిత్వ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇందులో పాల్గొని సర్వే వివరాలు సరిచూసుకోవాలని, ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి వాటిని సరిదిద్దిన తరువాతే ప్రాపర్టీ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో సత్యబాబు, ఏవో భాస్కర్ బాబుతో కలిసి ఎంపీడీవో రాధాకృష్ణ పీ పీ ఎం ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లోకేష్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అరటిని ఆశించు తెగుళ్లను పరిశీలించి రైతులతో సలహాలు సూచనలు..

### హార్టీ కల్చర్ అధికారి యామిని.



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలం లోని అరటిపండు సాగు చేస్తున్న రైతులతో ఆర్టికల్చర్ అధికారి యామిని మంగళవారం రైతులతో కలిసి అరటి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ.అరటి గెల రక్షణ కవచంగా తెలుపు రంగు పాలిథిన్ సంచులను వాడాలని,అరటి గెల విచ్చుకున్నఐదవ రోజు నుండి 15 దినములకుఒకసారి సల్ఫేట్ ఆఫ్ పొటాష్ ను5 గ్రాముల సల్ఫేట ఫొటాష్ ఒక లీటర్, నీరుతో కలిపి గెలకు సపోర్ట్,గా ఉంచిన కట్టెసహా పిచికారి చేయాలి.గెల హస్తం విచ్చుకున్న తర్వాత 2 శాతం రంధ్రాలు కలిగిన 100 గేజు మందముతెలుపు రంగు కలిగిన పాలిథిన్ కవర్లను గెలకు తొడిగించి, అరటి కి ఆశించి తెగుళ్ల రసం పీల్చుపురుగు ఉధృతి నుండి కాపాడుకోవచ్చు అన్నారు.అలాగే సూర్యకాంతి ఉష్ణోగ్రత వల్ల కలిగే నష్టాన్ని కూడా అరికట్టవచ్చుని,హెచ్ ఓ యామిని రైతులకు సూచనలు సలహాలు తెలియజేశారు. అరటి బెల్ ఇంజక్షన్డెల్టా మైత్రి 2.8 ఈ సి,1 మిల్లీ లీటర్ ను, 1 లీటర్ నీటిలో కలిపి 80-100 మిల్లీ లీటర్ల ద్రావణాన్ని ఇంజక్షన్ చేయాలి.గెలచివర ఉన్న మగ పువ్వులు తొలగించాలని అరటిగెల కొనదాకఒకటి లేదా రెండు హస్తాలను తీసివేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కూడేరు గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలితమ్మ,మండల హార్టికల్చర్ అధికారిని యాషిని,మండల తెదేపా నాయకులు జయప్రకాష్ గౌడ్, కొత్తపల్లి బొమ్మయ్య, శ్రీధర్ నాయుడు, గంటముక్కల రమేష్, చిన్నఈశ్వరయ్య, ఇప్పేరుతిరుపతయ్య, రామాంజనే యులు, అరటి తోట పంటను సాగుచేస్తున్నరైతులుపాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో గుంతకల్లు రైల్వే లోకో షెడ్...

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్మించారు. స్టీమ్ ఇంజన్ మరమ్మతుల నిర్వహణ నిమిత్తం మార్గమధ్యంలో గుంతకల్లులో 1886 లో స్టీమ్ లోకో షెడ్‌ను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర్యానంతరం దేశంలో జరిగిన రైల్వేల వికేంద్రీకరణ అనంతరం గుంతకల్లును కేంద్ర ప్రభుత్వం భారతీయ రైల్వే జోన్ లోని సదరన్ రైల్వే జోన్‌లో విలీనం చేసింది. నాటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని సదరన్ రైల్వే 1964 ఆగష్టు 30న గుంతకల్లులో మీటర్ గేజ్ డీజిల్ షెడ్ ను ఏర్పాటు చేసింది. రాయలసీమకే తలమానికమై న గుంతకల్లు రైల్వేజంక్షన్ లో మీటర్ గేజ్ స్టీమ్ లోకో షెడ్, డీజిల్ లోకో షెడ్‌లు కొనసాగుతున్న రోజుల్లో దివంగత ప్రధాన మంత్రి పి.వి.నరసిం హరావు దేశవ్యాప్తంగా ఒకే గేజ్ రైలుమార్గం ఉండాలనే తీసుకున్న సంచలనాత్మక నిర్ణయంతో 1992 ఏప్రిల్ 02న గౌహతిలో యూనిగేజ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. దీంతో 1995 అక్టోబర్ 18న గుంతకల్లు డీజిల్ షెడ్ ను బ్రాడ్ గేజ్ డీజిల్ షెడ్ గా అప్ గ్రేడ్ చేశారు. నాటినుండి గుంతకల్లులో బ్రాడ్ గేజ్ లోకో షెడ్ భారతీయ రైల్వేకు సేవలందిస్తోంది. రైల్వేశాఖ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని చేపట్టిన విద్యుదీకరణ గుంతకల్లు రైల్వే డివిజన్ లో పూర్తికావడంతో విద్యుత్ రైలింజన్ ల శకం ప్రారంభమైంది. దీంతో తొలుత విద్యుత్ రైలింజన్ల మరమ్మతులకై ట్రిప్ షెడ్ ను ప్రారంభించారు. 170 కోట్ల రూపాయల వ్యయంతో వంద విద్యుత్ రైలింజన్ ల సామర్థ్యంతో మరమ్మతులు, నిర్వహణకై గుంతకల్లు విద్యుత్ లోకో షెడ్ ను 2018లో అందుబాటులో తీసుకోరాగా, ప్రారంభంలో విద్యుత్ లోకో షెడ్ ఎడిఇఇగా జైనుల్ అబ్దీన్ పనిచేయగా, డిఇఇగా ఆర్.నాగేశ్వర్ రావు పనిచేశారు. ఇటీవలే సీనియర్ డిఇఇగా డైరెక్ట్ ఐఆర్ఎస్ అధికారి సి.వీరయ్యను, తాజాగా ఎడిఇఇగా వరప్రసాద్ లను నియమించారు. రాబోయే రోజుల్లో మరో ఎడిఇఇ, డిఇఇలతో పాటు, ఇంజన్ లకు సరిపడా సిబ్బందిని నియామకాలు చేపట్టాలని రైల్వేశాఖ నిర్ణయించినట్లు రైల్వే బోర్డు వర్గాల సమాచారం. 24/7 పనిచేసే షెడ్ లో ప్రస్తుతం 540 మంది కార్మికులు పనిచేస్తుండగా. 180 విద్యుత్ రైలింజన్ లు ఉన్నాయి. రాబోయే రోజుల్లో వీటిసంఖ్యమరింత పెరిగే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం. అలాగే 22 డీజిల్ ఇంజిన్ లతో పాటు డెమో రైలు సర్వీసులను, విద్యుదీకరణ పనుల నిర్వహణకై వినియోగించే టవర్ కార్, ఎస్ పి ఎం ఆర్ వి, తనిఖీల నిర్వహణకై వినియోగించే స్పిక్ రైళ్ళను విద్యుత్ లోకో షెడ్ సిబ్బంది సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారు.

## లెక్కలూ...లెక్క మళ్ళీ తప్పింది!?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇంకా ఏదేదో అతనితో ఇక్కడ చేయించుకో వాలని ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ ఉత్తర్వులను కూడా బేకాతరు చేస్తూ తేది: 21-11-2025న ఉత్తర్వుల ఆర్.సి.నెం. ఎ1/1788/2018-1, తేదీ 21-11-2025 నందు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర స్థాయి అధికారుల ఉత్తర్వులను తుంగలో తొక్కేశాడట ఇక్కడి జిల్లా పరిషత్ సీఈవో. ముందుగా డిప్యూటీ .ఎంపీడీఓ ప్రమోషన్ కు విల్లింగ్ యిచ్చిన (1) లెక్కలు శ్రీనివాసులు (2) ఏకాంబరయ్య (3) భీమలింగేశ్వర స్వామీ అను వారు తిరిగి అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా పదోన్నతి పొందడం వల్ల 03 సీనియర్ అసిస్టెంట్స్ కు అనగా (1) కే ఎం డి. జిక్రియ (2) బి.మహేష్ (3) డి.సత్యంబాబుకు అడ్మినిస్ట్రేటివ్ అధికారులుగా పదోన్నతి కల్పించబడలేదనీ కార్యాలయ విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనికి ప్రధాన కారకుడు జడ్పీ లోని ఈ లెక్కల శ్రీనివాసులేనని తెలిసింది. అయితే మంగళవారం అనంతపురం కలెక్టర్ చేసిన స్థల నియామక ఉత్తర్వుల నెం. 1048/2025/A1(Pts), తేది: 02-12-2025 (ఈ ఆఫీస్ ఫైల్ నెంబర్. డీపీవో/82/2025-SA(A1)-డిపిఓ.ఎటిఎ I/325482/2025) లో ఈ లెక్కల శ్రీనివాస్ పేరు లేకపోవడం వెనుక పెద్ద అవినీతి కుంభకోణ రహస్యమే దాగివుందనీ తెలిసింది. ఎందుకంటే ఈ వ్యక్తి లేకపోతే జడ్పీలో ఉద్యోగులకు సంబంధించిన పదోన్నతులు, బదిలీలలో అక్రమ వసూళ్లు రూ, లక్షల్లో చేసే వాళ్ళు ఎవరు కనిపించడం లేదని సీఈఓ పలువురు ఉద్యోగుల వద్ద చెప్పినట్లు వినికిడి. రాష్ట్రములోనే ఎవరికీ లేని ప్రాధాన్యత ఈ లెక్కలకు ఇవ్వడం వెనుక పెద్ద మత లబ్ డబ్ జరుగుతుందని తెలిసింది. ఏది ఏమైనా పంచాయితీ రాజ్ కమిషనర్ అయిన శ్రీ కృష్ణ తేజ ఉత్తర్వులను సైతము ప్రక్కకు పెట్టి ఈ లెక్కల శ్రీనివాసులుకు ఈ జడ్పీ అధికారులు, కలెక్టర్ పెద్దపీట వేశారంటే విషయం ఏ స్థాయికి చేరిందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. త్వరలోనే జిల్లా పరిషత్ లో సుమారు 55 నుండి 60 మంది వరకు జూనియర్ అసిస్టెంట్స్ కు సీనియర్ అసిస్టెంట్స్ గా పదోన్నతులు కల్పిస్తారనీ సమాచారం. ఆ పదోన్నతులు పొందే వారందరి నుండి పెద్ద మొత్తంలో వ్యాపారం చేసే సమర్థుడు ఒక్క ఈ లెక్కలు మాత్రమేనని కార్యాలయం మొత్తం కోడై కూస్తోంది. గతంలోనే ఎందరో అవినీతిపరులకు ఈయన వారిదిగా మద్దతుగా ప్రోత్సహించి జడ్పీ కలుషితానికి పనిచేశాడన్న బహిరంగ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీనికి తోడు ఓ బోగస్ ఉద్యోగుల అసోసియేషన్ కు జిల్లా, రాష్ట్ర నాయకుడి గా కూడా పోటీ పడుతూ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మరో కథనంలో జిల్లా పరిషత్ కు సంబంధించిన మరిన్ని వివరాలను మీ మేజర్ న్యూస్ పాఠకుల ముందుకు.



డిప్యూటీ ఎంపీడీవో గా నియమిస్తూ కమిషనర్ ఐదో తేదీనే ఇచ్చిన ఆర్డర్స్ ఇలా

## 5న జరిగే తల్లిదండ్రుల సమావేశానికి హాజరుకాండి



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాల్ మండలం ఉద్యహాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న సరిగా హాజరుగాని విద్యార్థుల ఇళ్ల వద్దకు వెళ్లి కారణాలను తెలుసుకుంటున్న మహిళా ఉపాధ్యాయులు సరిగా పంపమని తెలియజేశారు. అలాగే డిసెంబర్ 5 శుక్రవారం జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ కు పేరెంట్స్ ని ఆహ్వానించడం జరిగిందన్నారు.

## 14వ తేదీ వరకు హౌసింగ్ సర్వే గడువు

### హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలో అందరికీ ఇల్లు స్థలము నినాదంతో చేపట్టిన సర్వే గడువు తేదీని డిసెంబర్ 14వ తేదీ వరకు పొడిగించినట్లు హౌసింగ్ ఏఈ గోపీచంద్ నాయక్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నవంబర్ 10వ తేదీ నుంచి 30 తేదీ వరకు నిర్వహించిన సర్వేలో చాల కుటుంబాల నుంచి దరఖాస్తు స్వీకరించారని, చాలా కుటుంబాలు సర్వేకు నోచుకోలేదని దీనితో ఈ నెల 14 వరకు మండలంలోని అర్హులకు దరఖాస్తుల స్వీకరిస్తామని తెలిపారు.

# రైతులు సమన్వయంతో సాగు నీటిని సద్వినియోగం చేసుకోవాలి...

గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ : రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బిటి పి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులు సమన్వయంతో తాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయకట్టు సంఘం సభ్యులు రైతులకు సూచించారు. గుమ్మగట్ట మండలం బిటి ప్రాజెక్ట్ గ్రామంలో ఆర్.బి అతిథి గృహంలో బిటిపి ఆయకట్టు ఎడమ కుడి కాలువల రైతులు ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్ చైర్మన్ రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈనెల 15వ తారీకు నుండి కుడి ఎడమ కాలువలకు నీటిని విడుదల చేయడం జరుగుతుందన్నారు. 3162 ఎకరాలకు సాగునీటిని ఒకటి నుండి తొమ్మిదవ డిస్ట్రిబ్యూటర్ 1940 ఎకరాలకు మొత్తం 5102 ఎకరాల కి సాగునీటిని విడుదల చేయనట్లు జలవనుల శాఖ డి ఈ తెలిపారు. ఈ సమేవేశంలో ఆయకట్టు రైతులతో సమనవ్యయం చేసుకొని వారితో మాట్లాడి ప్రాజెక్ట్ ఎడమ కాలువ 1వ తూము నుండి 10 వ తూము వరకు మరియు కుడి కాలువ 6బి తూము నుండి చివరి అయకట్టు వరకు నీటిని విడుదల చేయాలని రైతులు అధికారులను కోరారు. సమావేశంలో ఈఈ సురేంద్రనాథ్ రెడ్డి డిఈలు గీత లక్ష్మీ దామోదర్ ఇరిగేషన్ అధికారుకు హాజరైనారు అనం



తరం రైతులతో కలిసి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మండల కన్వీనర్లు కాలువ సన్నన్న శ్రీరాములు ఈకార్యక్రమంలో గుమ్మగట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న బ్రహ్మసముద్రం కన్వీనర్ శ్రీరాములు, రాయదుర్గం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర,కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, ప్రాజెక్టు చైర్మన్లు, కాలువరాజు, ఎమ్మార్వో రజక్ వలి, ఆర్ ఐ రామాంజనేయులు,ఎంపీడీవో వి జయరాములు సుభాన్,గిరిమల్లప్ప, వీరపురం సర్పంచ్ నాగరాజు,,కుమర్ రెడ్డి యన్ తిమ్మప్ప,చిన్నకృష్ణ,కెపి కుంట రాముడు, టైలర్ రాజు,పైదొడ్డి రాజు,అంజి, బెస్త మూర్తి సూరి,కుమార్ స్వామి రవిచంద్ర, శర్మస్ ఆయకట్టు కుడి ఎడమ కాలువ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితం

### వైద్యాధికారి డాక్టర్ పావని



ఉరవకొండ, మేజర్ న్యూస్ : గర్భిణీలు ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేయించుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితమని వైద్యాధికారి డాక్టర్ పావని తెలిపారు. మండల పరిధిలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పావని ఆధ్వర్యంలో మంగళవారం ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి పావని మాట్లాడుతూ పిల్లలు పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే పట్టించాలని గుర్తు చేశారు. ఆరు నెలల తర్వాత పిల్లల ఎదుగుదల అభివృద్ధి కోసం తల్లిపాలతో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. వయసు పెరిగే కొద్దీ అందుకు తగిన విధంగా ఆహారం ఇవ్వాలని, రెండేళ్ల పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ప్రసవానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని మాతా శిశు మరణాలు సంభవించకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఆశాలు ప్రతిరోజు ఈ -ఆశ ఆప్ లాగిన్ కావాలని, గర్భ నిర్ధారణ కిట్టు ఉపయోగించి త్వరితగతిన గర్భిణీ స్త్రీలు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నాగ రంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్ఎండి షఫీ, హెల్త్ సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, హెల్త్ అసిస్టెంట్ నిమ్మల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా కార్యాలయం తనిఖీ



గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆఫీస్ నందు మంగళవారం మెప్మా జిల్లా అధికారి పీడీ తనిఖీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలోని ఆర్పీలు హాజరైనారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ పట్టణంలో స్వయం సహాయ సంఘాలు అభివృద్ధికి చేయాల న్నారు. అంతే కాకుండా సంఘాలలో ఋణాలు గురించి మహిళలకు అవగా హన కల్పించే విధంగా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా కోకో ఆర్డినేటర్ శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడి.. గొర్రెలు మృతి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : మండల పరిధిలో ని ముద్దినాయనపల్లి పంచాయతీ , ఎం వెంకటంపల్లి గ్రామంలో వీధి కుక్కల దాడిలో దొడ్డి లో ఉన్న దాదాపు 40 గొర్రెలు మృతి చెందాయి. దీంతో లక్షల్లో నష్టం జరిగిందని ప్రభుత్వం స్పందించి సాయం చేయాలని గొర్రెల యజమాని కన్నీరు మున్నీరు అయ్యారు.

## ఎలుగుబంటి సంచారంతో బెంబేలెత్తిన కాలనీ వాసులు



రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని ముత్రాసి కాలనీ సమీపంలో మంగళవారం ఉదయం ఎలుగుబంటి సంచరించడాన్ని తిలకించిన కాలనీ వాసులు భయంతో బెంబేలెత్తారు. సమీపంలోని కొండ ప్రాంతం దాటి వచ్చిన ఎలుగుబంటి కాలనీ పరిసరాల్లో సంచరిస్తుండంతో భయబ్రాంతులకు గురయ్యారు. కొంతమంది దూరం నుండి తమ మొబైల్ ఫోన్లలో ఎలుగుబంటి సంచరిస్తుండడాన్ని చిత్రీకరిస్తూ కుతూహలం ప్రదర్శించారు. అటవీ శాఖ అధికారులు స్పందించి ఎలుగుబంటిని అడవికి తరలించాలని స్థానికులు కోరారు.

## వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై శిక్షణ తరగతులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రా ల ఏర్పాటు పై రైతు సేవా కేంద్రం సిబ్బందికి మంగళ వారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బ్రహ్మయ్య, సివిల్ సప్లై రమేష్ రెడ్డి, సివిల్ సప్లైస్ ఏయం జనరల్ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ ముఖేష్, అగ్రికల్చర్ జెడి ఉమా మహేశ్వరమ్మ, అగ్రికల్చర్ ఏవో జగదీష్, గ్రామ రెవెన్యూ అధికారులు పవన్ కుమార్, రుద్రప్ప మరియు కనేకల్, బొమ్మనహాళ్, డి హీరేహాళ్ మండలాల రైతు సేవ కేంద్రాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూగేపల్లి కార్తీక మహొత్సవం

### శ్రీ ఆరూఢ చన్న మల్లప్ప స్వామి వారి సత్సంగంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాపు



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సూగేపల్లి గ్రామంలో గత రెండు రోజుల నుండి కార్తీక మహొత్సవ కార్యక్రమం గ్రామస్తుల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం శ్రీ ఆరూఢ చన్న మల్లప్ప స్వామి ఆశీస్సులు పొంది, స్వామి వారి సత్సంగ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సర్వమత సారాంశం ఒక్కటేనని, ప్రతి మానవుడు భక్తిని అమర్చుకోవాలని, ఆధ్యాత్మిక చింతనతోనే మానవునికి ప్రశాంతతను కలిగిస్తుందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నారు. శ్రీ ఆరూఢ చన్నమలప్ప స్వామి సత్సంగంలో పాల్గొనడం నా జన్మ అదృష్టంగా భావిస్తున్నాను అని పేర్కొన్నారు. అనంతరం కాపు రామచంద్ర రెడ్డికి గ్రామ ప్రజలు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాళ్ల తిమ్మారెడ్డి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సీమ మీదుగా శబరిమలై ప్రత్యేక రైళ్లు..

గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైవెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ రాయలసీమ మీదుగా చర్లపల్లి–కొల్లాం–చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. విశాఖపట్నం చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07119 రైలు ఈనెల 17,31 తేదీల్లో బుధవారాల్లో చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది.

తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07120 రైలు ఈనెల 19, జనవరి 02 తేదీల్లో శుక్రవారాల్లో కొల్లాం నుంచి బయలుదేరు తుంది. మార్గమధ్యంలో ఈరైళ్లు సికింద్రాబాద్,బేగంపేట్, లింగంపల్లి శంకరపల్లి వికారాబాద్ తాండూరు సేడం యాద్గిర్ క్రిష్ణా రాయచూరు మంత్రాలయం ఆదోని గుంతకల్లు గుత్తి తాడిపత్రి ఎర్రగుంట్ల కడప రాజంపేట రేణిగుంట తిరుపతి చిత్తూరు లతోపాటు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

## హీరేహాళ్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన అనంతపురం ఏ ఆర్ డి.ఎస్.పి నీలకంఠేశ్వర్ రెడ్డి

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండల పోలీస్ స్టేషన్ ను, పోలీస్ క్వార్టర్స్ ను పరిశీలించిన ఏఆర్ డి.ఎస్.పి నీలకంఠేశ్వర్ రెడ్డి.. స్థానిక పోలీస్ స్టేషన్ దాదాపుగా 90% మేర జాతీయ రహదారులలో వెళ్లిన నేపథ్యంలో మంగళవారం డి.ఎస్.పి ఆకస్మికంగా పరిశీలించి, వివరాలను సేకరించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.. ఈ నివేదికను ఉన్నత అధికారులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.. హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, ధనుంజయుడు, గంగన్న, పోలీసులు రామాంజనేయులు, నాగరాజు, రంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీలలో ప్రతిభ కనబరిచిన శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో "విశ్వం ఎడ్యుటెక్" వారి ఆధ్వర్యంలో జోనల్ లెవెల్ లో వేదిక్ మ్యాథ్స్ మరియు అబాకస్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు దాదాపుగా జిల్లా స్థాయిలో 60 పాఠశాలలు నుంచి 1200 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో బెలుగుప్పశ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు అబాకస్ పోటీ విభాగంలో బి సంతోష్ (ఫస్ట్ క్లాస్) స్టేట్ ఫస్ట్ ర్యాంక్, ఛాంపియన్ అవార్డును కె ఆదిత్య చంద్రారెడ్డి (ఫస్ట్ క్లాస్) బెస్ట్ పర్ఫార్మర్ అవార్డ్ ను సెకండ్ ర్యాంక్ ను గెలుచుకోగా బి జ్ఞానేశ్వర సెకండ్ క్లాస్ రైజింగ్ స్టార్ థర్డ్ ర్యాంక్ అవార్డులను సాధించి రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక అయ్యారు. అలాగే ఈ జిల్లా స్థాయి పోటీలకు పాఠశాల తరపున పాల్గొన్న 30 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయురాలు సుమా ఇతర అధ్యాపక బృందం విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్స్ అందించి పాఠశాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండలంలోని కన్నేపల్లి సచివాలయం పరిధిలోని గుడిపల్లి గ్రామంలో కళ్యాణదుర్గం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ తిరుపాలయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పర్యటించారు. ఈ సందర్భంగా తిరుపాలయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ముందస్తుగా గ్రామంలో ఇంటింటికి తిరిగి లార్వాలు తొలగిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే చేసుకోవాలని, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రహదారిలోకి డ్రైనేజీ వాటర్ వదలకుండా ఇంటిముందు ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని సూచించారు. సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేసుకోవాలని ఏ పూటకు ఆ పూట వేడివేడి భోజనం చేసి తినాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు. గ్రామంలోని కొల్లాపూరమ్మ దేవాలయం పరిధిలోని ఇళ్లల్లో ఐఎస్ఎస్ ద్రావణం మరియు మురికి గుంటలలో అబేట్ ద్రావణం పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ జాన్సన్, పంచాయతీ సెక్రటరీ యోగేష్, వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ తిరుపతయ్య, ఎం ఎల్ హెచ్ పి మృదుల, ఆశా కార్యకర్తలు మాదేవి, ప్రమీల, మంజమ్మ పాల్గొన్నారు.

### జనవరి నుంచి పుట్టపర్తి మీదుగా

# వందేభారత్ ఎక్స్ ప్రెస్..

### -వేళలుసైతం మార్పులు చేసిన రైల్వే బోర్డు...



గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల మీదుగా గుల్బర్గా-బెంగళూరు-గుల్బర్గా మధ్య తిరుగుతున్న వందేభారత్ ఎక్స్ ప్రెస్ రైలు సర్వీసులను యాత్రికుల సౌకర్యార్థం జనవరి నుంచి సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)మీదుగా మళ్లించడంతోపాటు, రాకపోకల వేళలను సైతం సవరిస్తూ రైల్వేబోర్డు ఆదేశాలు జారీచేసింది.

గుల్బర్గా నుంచి బెంగళూరు వెళ్ళే నంబర్ 22231 వందేభారత్ ఎక్స్ ప్రెస్ జనవరి 01 నుంచి నిర్ణీత రోజుల్లో ఉదయం 06:10 గంటలకు గుల్బర్గా నుంచి బయలుదేరి యాద్గీర్ 06:48/50, రాయచూరు 07:38/40, మంత్రాలయం 07:58/08:00, గుంతకల్లు 09:00/05, అనంతపురం 10:03/05, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) 11:00/02, యలహంక 12:28/30, బెంగళూరుకు అదేరోజు మధ్యాహ్నం 02:10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగళూరు నుంచి గుల్బర్గా వెళ్ళే నంబర్ 22232 వందేభారత్ ఎక్స్ ప్రెస్ జనవరి 02 నుంచి బెంగళూరు నుండి మధ్యాహ్నం 02:40 గంటలకు బయలుదేరి యలహంక 03:05/07, సత్యసాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి) సాయంత్రం 04:23/25, అనంత పురం 05:33/35, గుంతకల్లు 06:37/42, మంత్రాలయం 07:48/50, రాయచూరు 08:18/20, యాద్గీర్ 09:03/05, గుల్బర్గాకు అదేరోజు రాత్రి 10:45 గంటలకు చేరుకుంటుంది.

## అంకంపల్లి గ్రామంలో "పల్లెవనం"

### తనిఖీ చేసిన డిడబ్ల్యూఎంప పిడి సలీం భాషా



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అంకంపల్లి గ్రామంలో పల్లెవనం మరియు రామసాగరం గ్రామంలో గోకుల్ షెడ్లను డిడబ్ల్యూఎంప పిడి సలీం భాష తనిఖీ చేశారు. అనంతరం పిడి మాట్లాడుతూ గతంలో కలెక్టర్ వినోద్ కుమార్ అంకంపల్లి పాఠశాల ఆవరణంలో ఉపాధి హామీపథకం కింద విరివిరిగా చెట్ల నాటడం జరిగిందని, అవి శ్రద్ధగ చూసుకోవడం వల్ల చెట్లు బాగా పెరిగాయని, అలాగే పల్లెవనం కార్యక్రమాలలో మొక్కలను, గోకుల షెడ్లను తనిఖీ చేసి, చేసిన పనులు సంతృప్తిగా ఉన్నాయని, అలాగే మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలో ప్రజల్లో జీవనోపాధి మెరుగుపరచడానికి, అలాగే గ్రామాభివృద్ధికి తోడ్పడే పనులను చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మురళి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ గ్రామ నాయకులు పురుషోత్తం నాయుడు, శంకరయ్య, కృష్ణయ్య, శివ, ఈశ్వర్, వేణుగోపాల్, ఎర్రి స్వామి ఎర్రయ్య గౌడ్ ఫీల్డ్ అసిస్టెంట్ వన్నూర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పీఏబీఆర్ కుడి కాలువ

### పూడికతీత పనులను పరిశీలించిన: డ్వామా పిడి సలీం భాష



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండలంలోని ఇప్పేరు గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పిఏబిఆర్ కుడి కాలువ కెనాల్ లో పూడికతీత పనులను మంగళవారం డ్వామా పిడి సలీం భాష క్షేత్రస్థాయిలో సందర్శించి మస్టర్ లను వెరిఫికేషన్ చేశారు. అనంతరం కూడేరు గ్రామపంచాయతీలో పి. రామాంజనేయులు పొలంలో నాటిన దానిమ్మ పంటను మరియు క్యాటిల్ షెడ్ ను మరియు చంద్రమౌళి పొలంలో నాటిన దానిమ్మ పంటను పర్యవేక్షించారు అనంతరం చోళ సముద్రం గ్రామపంచాయతీ నందు చేపట్టిన డగ్ అవుట్ పాండ్ పనులను సందర్శించి మస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పోలేరయ్య, ఈసీ రాజేష్ కుమార్ టి ఏ లు కోమల మరియు అనిల్ కుమార్ మరియు సంబంధిత గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఖబర్దార్ వైపి రమేష్... నోరు అదుపులో పెట్టుకో...

### మాజీ ఎంపీ తలారి రంగయ్య ను విమర్శించే స్థాయినిది కాదు?

### ప్రజల పక్షాన పోరాటం చేస్తే నిందలు వేస్తారా?

### అభివృద్ధికి సహకరిస్తాం అన్యాయాన్ని సహించం.. మండల వైసీపీ అధ్యక్షులు... గొల్ల సూరి



కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో దౌర్జన్యాలు, అరాచ కాలు, ప్రజలను వేధింపులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం నాయకులపై వైసీపీ మండల అధ్యక్షులు గోళ్ళ సూరి విమర్శలు చేశారు. పట్టణంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు గోళ్ళ సూర్యనారాయణ మాట్లాడుతూ... ప్రజలకు అన్యాయం జరిగితే, పార్టీలకు అతీతంగా ప్రజల పక్షాన న్యాయ పోరాటం చేస్తున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య పై వై పి రమేష్ విమర్శలు చేసే స్థాయి కాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి, ఖబర్దార్ వై పి రమేష్ అంటూ టిడిపి నాయకులపై వైసిపి అధ్యక్షులు సూర్యనారాయణ విరుసుకు పడ్డారు. తెలుగుదేశం కార్యకర్త బోయ ఆనంద్ మరణాన్ని వై పి రమేష్ కు తెలియదా, బాధితుల పక్షాన మాజీ ఎంపీ రంగయ్య నిలబడితే విమర్శించడం తగదన్నారు. అధికార పార్టీలో ఉండే మీరు మీ కార్యకర్త మరణిస్తే, ఎందుకు స్పందించడం లేదన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నాయకులు ప్రజలు అధి కార పార్టీ నాయకులకు వత్తాసు పలకకుంటే, ఉదయం నుండి సాయంకాలం వరకు పోలీసులు , పోలీస్ స్టేషన్లో చుట్టూ తిప్పుతున్నారని ఆయన మండిపడ్డారు. తెలుగుదేశం బిజెపి వైసిపి తదితర పార్టీల అధికారం శాశ్వతం కాదని, ప్రజలే శాశ్వతం అన్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబుపై ఎప్పుడు ఎక్కడ వైసీపీ నాయకులు మాట్లాడలేదని గుర్తు చేశారు. అభివృద్ధికి సహకరిస్తాం ప్రజలకు, ప్రాంతానికి అన్యాయం జరిగితే ప్రజల పక్షాన నిలబడ తామన్నారు. అత్యున్నతమైన చదువులు చదివిన మాజీ ఎంపీ రంగయ్య పై మరొకసారి విమర్శలు చేస్తే, తగిన గుణపాఠం చెబుతామన్నారు. అధికార పార్టీ నాయకు డే దౌర్జన్యాలు చేసి, కులాల మధ్య చిచ్చు పెట్టి ప్రాంతాన్ని సర్వనాశనం చేస్తే సహించేది లేదని అధికారుల పార్టీ నాయకులకు వైసిపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ సుధీర్, బ్రహ్మసముద్రం కన్వీనర్ చంద్రన్న, కౌన్సిలర్ లక్ష్మన్న, పరమేశ్వరప్ప, చరణ్, రమేష్, మారుతి వెంకటేష్, షేక్షావలి, వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టర్ సారు కుందుర్పి సచివాలయంపై

# దృష్టి సారించరు ప్లీజ్...

### రెండు సచివాలయాలకు ఒక డిజిటల్ అసిస్టెంట్.

### ఇబ్బందుల్లో ప్రజలు- పట్టించుకోని ఉన్నతస్థాయి అధికారులు.





కుందుర్పి, మేజర్ న్యూస్ : మండలకేంద్రమైన కుందుర్పిలో రెండు సచివాల యాలకు ఒక డిజిటల్ అసిస్టెంట్ ని ఏర్పాటు చేయడంవల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని జిల్లాకలెక్టర్ సార్ దీనిపై దృష్టి సారించాలని పంచాయతీ ప్రజలు కోరుతున్నారు. కుందుర్పి మండలంలో 16 సచివాలయాలకు కేవలం ఐదుమంది మాత్రమే డిజిటల్ అసిస్టెంట్లు ఉన్నారు. మండలకేంద్రంలో రెండు సచివాలయాలు ఉన్నాయి. రెండుసచివాలయాల సిబ్బంది ఒకేభవనం నుండి పరిపాలన చేస్తున్నారు.కుందుర్పిలోని 1,2సచివాలయాలకు ఇద్దరు డిజిటల్ అసిస్టెంట్లను నియమించాల్సి ఉండగా కేవలం సచివాలయం -2కు మాత్రమే డిజిటల్ అసిస్టెంట్ గా సుబ్బరత్నను నియమించారు.సచివాలయం -1 డిజిటల్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉంది. మండలకేంద్రం కావడంతో అనేక సమస్యలపై నిత్యం అధికసంఖ్యలో ప్రజలు సచివాలయానికి వస్తూ ఉంటారు.డిజిటల్ అసిస్టెంట్ ఒక్కరే ఉన్నందున చకచకా పనులు జరగపోవటంతో ప్రజా సమస్యలు పరిష్కారం నత్తన డకగా సాగుతుంది.ఒకే కంప్యూటర్ లో రెండు సచివాలయాల డిజిటల్ అసిస్టెంట్ల లాగిన్లను ఓపెన్ చేసి పనిచేయాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలు అధికసంఖ్యలో రావటంతో వృద్ధులకు,చిన్న పిల్లల తల్లులు మరింత ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని సచివాలయంలో పనిచే స్తూ కంప్యూటర్ అనుభవం కలిగిన మరో ఉద్యోగికి తాత్కాలికంగా డిజిటల్ అసిస్టెంట్ సేవలు అప్ప జెప్పడమో, లేదా చిన్న పంచా యతీలలో ఉన్న మరో డిజిటల్ అసిస్టెంట్ ను మండలకేంద్రంలోని సచివాలయానికి నియమించో ప్రజాసమస్యల పరిష్కారానికి సహకరించాల్సిన అవసరం ఎంతైనాఉందని కుందుర్పి పంచాయతీ ప్రజలు కోరుతున్నారు.ఏది ఏమైనా ఉన్నతస్థాయి అధికారులు చర్యలు తీసుకుని ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

### నగరంలో శానిటేషన్

# మరింత మెరుగుపడాలి..

### నూతన సూపర్వైజర్లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

### క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్, మెప్మా అధికారులతో సమావేశం



అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలో గతంలో కన్నా పారిశు ద్ధ్యం మెరుగుపడిందని.. నగరంలో ఎక్కడా సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నూతన శానిటరీ సూపర్వైజర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మంగళవారం మున్సిపల్, మెప్మా అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, సీపీఓ అశోక్ కుమార్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఎంహెచ్ఓ నరసింహులు, నూతన శానిటరీ సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పారిశుద్ధ్యంపై అక్కడక్కడ వస్తున్న ఫిర్యాదుల మీద ఎమ్మెల్యే ఆరా తీశారు. గత ప్రభుత్వంలో లాగా నిర్లక్ష్యంగా ఉంటే కుదరదని, ఖచ్చితంగా సిబ్బందితోపాటు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉండాలని సూచించారు. నూతన సూపర్వైజర్లు దీనిని బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ఆదేశించారు. ప్రతినిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితి ఏంటన్నది తెలుసుకోవాలన్నారు. ప్రజల నుంచి ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని ఎమ్మెల్యే అన్నారు. మరోవైపు మెప్మా అధికా రులు తృప్తి క్యాంటీన్లు, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారించాల న్నారు. ఇందుకోసం లబ్ధిదారులను ఎంపిక చేయాలని.. అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమిషనర్ బాలస్వామి





అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :పారిశుధ్య పర్యవేక్షణ లో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి నగరము లోని, అరవింద్ నగర్, విద్యుత్ నగర్, కమలానగర్ , జనశక్తి నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుధ్య పర్యవేక్షణ చేశారు, ముందుగా సోమవారపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో వచ్చిన అర్జీల పై ప్రత్యక్షంగా పర్యవేక్షించి పారిశుద్యం పై ఇచ్చిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు, సిబ్బంది చే పరిష్కరింప చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ బాలస్వామి మాట్లాడుతూ.. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా సంబంధిత అధికారే వెళ్లాలని, అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం బళ్ళారి రోడ్డు లోని అన్న కాంటీన్ ను తనిఖీ చేశారు, అల్పాహారం తింటున్న వారితో నేరుగా మాట్లాడి అన్న క్యాంటీన్ నిర్వహకుల సేవలపై ఆరా తీశారు ప్రజలు అందించే ఆహార విషయంలో స్వచ్ఛత నియమాలు మరియు సమయపాలన కచ్చితంగా పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. కార్యక్రమములో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటేష్, రామాంజినేయులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ఫీజు చెల్లించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

### 2087 మందికి పరీక్షా ఫీజు చెల్లింపు
### అభినందనలు తెలిపిన విద్యార్థులు
### చెక్కును అధికారులకు, విద్యార్థులకు అందజేసిన హరీష్ బాబు



**ధర్మవరం, డిసెంబర్ 2 మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, వారి కుటుంబాలపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఒక అభూతపూర్వమైన ప్రజాహిత నిర్ణయం తీసుకున్నారు. నియోజకవర్గంలోని మొత్తం 2087 మంది 10వ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షా ఫీజులన్నిటిని పూర్తిగా తన వ్యక్తిగత నెల జీతం నుంచే భరించనున్నట్లు మంత్రి నిర్ణయించారు. దీనికి అనుగుణంగా మొత్తం 2,60,875/- రూపాయల చెక్కును విద్యాశాఖ అధికారులకు అందించారు. రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ చెక్కును నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఎంఈఓలకు, హెచ్ఎంలకు మరియు విద్యార్థులకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి భవిష్యత్తు కోసం మంత్రి చూపుతున్న అండదండలు అభినందనీయం. ధర్మవరం నియోజకవర్గంలో ఒక్క విద్యార్థి కూడా చదువులో వెనుక పడకుండా ఉండాలని మంత్రి కి ఉన్న నిబద్ధతకు ఈ నిర్ణయం నిదర్శనం. అదేవిధంగా విద్యారంగ అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణం కోసం సత్య కుమార్ యాదవ్ తీసుకుంటున్న ప్రతి నిర్ణయం ధర్మవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలుపుతోంది. ఇలాంటి సంక్షేమ చర్యలు విద్యార్థుల్లో మరింత ధైర్యం, నమ్మకం నింపుతున్నాయి, అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి ఎంపీడీవో నబి రసూల్, ఎంఈఓ లు రాజేశ్వరి, గోపాల్ నాయక్, హైస్కూల్ హెచ్ఎం సుమన, తదితర పాఠశాలహిత్యంలో పాల్గొన్నారు.

## ఒకటవ వార్డు వైసిపి నాయకుల్లో
# వర్గ విభేదాలు బట్టబయలు...?



**హిందూపురం మేజర్ న్యూస్:-** మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు లో వైఎస్ఆర్సిపి చేపట్టిన రచ్చబండ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఏర్పాటు చేసేందుకు అ వార్డులో రెండు వర్గాల నాయకుల మధ్య పోటాపోటీ నెలకొనడం తో అ వార్డులో వరుణ్ రెడ్డి వర్సెస్ శివ శంకర్ రెడ్డి ల మధ్య పోటాపోటీ నెలకొన్నట్లు తెలుస్తుంది. ఒకరు ఇందిరమ్మ కాలనీలో మరొకరు కొల్లకుంటలో కార్యక్రమాన్ని నిర్వహించాలని నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక కు ఇరు వర్గాల నాయకులు ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే మంగళవారం ఉదయం పట్టణంలోని ఓ టీ స్టాల్ వద్ద వైసిపి నాయకుడు శివశంకర్ రెడ్డి,వెంకీ విరి ఇద్దరి మధ్య మాటల యుద్ధం చేలరేగినట్లు సమాచారం ఇదిలా ఉంటే హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త దీపిక పార్టీ నాయకులను కార్యకర్తలను ఏ విధంగా సమన్వయం చేసుకొని ముందుకు పోతుందో చూడాలి. దీపిక ఎవరికి సానుకూలంగా స్పందించి ఎలాంటి విభేదాలు లేకుండా పార్టీ కార్యక్రమాలను కొనసాగించేలా చూస్తుందా లేదా అన్న విమర్శలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇలా వార్డులో గ్రూపులుగా ఉంటే జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని ఎలా నెగ్గుకొస్తారో చూడాలి మరి...




## ఆటలతో ఉపాధ్యాయులల్లో ఆనందం

**నార్పల మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులలో మానసిక ఉల్లాసాన్ని నింపడానికి అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి. స్పోర్ట్స్ ఆర్గనైజర్ ఆంజనేయులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పీడి ఆధ్వరంలో మంగళవారం మండలంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో క్రీడ పోటీలు నిర్వహించారు . క్రీడా పోటీల్లో ఆసక్తి గల ఉపాధ్యాయులకి పురుషులకు క్రికెట్ పోటీలు,మహిళలకు త్రో బాల్ పోటీలు పెట్టారు. ఇందులో 50 మంది ఎస్ జి టి టీచర్లు మరియు ఎస్.ఎ.లు ఈ క్రీడా పోటీల సందర్భంలో మండల విద్యాశాఖ అధికారి నారపరెడ్డి, క్లస్టర్ హెడ్ మాస్టర్ రవికుమార్, వివిధ పాఠశాల హెచ్ఎం లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడం లో పీడీలు శ్రీనివాసులు, రామన్న, కాటమయ్య, శ్రీదేవి, సురేఖ, నసీమా బేగం అందరూ సహకారించారు. ఇక్కడ సెలెక్ట్ అయ్యినవారు డివిజన్ స్థాయి పోటీకి నందు పాల్గొంటారు అని మండల విద్యాశాఖ అధికారి తెలియచేసారు.

## ఉచిత నైపుణ్యా భివృద్ధిని యువత సద్వినియోగం చేసుకోండి..మంత్రి సవిత



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన ప్రోగ్రాంలో భాగంగా, పెనుకొండ పట్టణంలోని శ్రీ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశా లలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో ఉచిత నైపుణ్యాభివృద్ధి కోర్సులకు దరఖాస్తు లు ఈనెల 15వ తేదీ వరకు స్వీకరించబ డుతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు సవిత తెలిపారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారంతో స్కిల్ హబ్ లో మూడు ప్రధాన కోర్సులు అందుబా టులో ఉన్నాయి: అప్లికేషన్ డెవలపర్స్టోర్ ,ఇన్చార్జ్ అండ్ టూరిజం హాస్పిటాలిటీఆటోమేటిక్ కస్టమర్ రిలేషన్ మేనేజర్ఈ కోర్సులు డిసెంబర్ 15 నుండి ప్రారంభమవుతాని,ఇంటర్, డిగ్రీ, పీజీ లేదా బీటెక్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవచ్చు. రెగ్యులర్ కోర్స్ 3 నెలలు ఉంటుందని కోర్సు పూర్తయిన అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికేట్ అందగా, వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలకూ కల్పించేందుకు చర్యలు తీసుకుంటా రని తెలిపారు. పెనుకొండ నియోజక వర్గంలోని యువతీ -యువకులు ఈ కార్యక్రమంలో ఆకర్షణీయ శిక్షణ పొందేందుకు మేలైన అవకాశం, అందరూ దరఖాస్తు చేసుకోవాలి అని మంత్రి సవిత కోరారు.కోర్సుల గురించి మరిన్ని వివరాల కోసం 9966682246 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

## పెంకాక్ సిలాట్ లో స్వర్ణ పతకం సాధించిన నారాయణ పాఠశాల చిన్నారికి అభినందన



**హిందూపురం మేజర్ న్యూస్:** హిందూపురం నారాయణ పాఠశాల చిన్నారి ఈ తనుశ్రీ నెల్లూరు జిల్లా నెల్లూరు పట్టణంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా పెంకాక్ సిలాట్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో స్వర్ణ పతకం సాధించింది. ఈ విజయంతో పెంకాక్ సిలాట్ విజేతకు పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు, పాఠశాల నుండి పోటీల్లో పాల్గొన్న ఈ తనుశ్రీ టాండింగ్ విభాగంలో స్వర్ణం సాధించడం తో చిన్నారిని అభినందిస్తూ మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్, టీచర్స్ అభినందనలు తెలిపారు. చిన్నారి తల్లిదండ్రులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు. ఏ ఓ ముత్యాలు, వైస్ ప్రిన్సిపల్ త్యాస్విన్ , శిల్పా వాణీ, తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

## నగదు లెక్కిస్తామని కాజేశారు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** బ్యాంకులో తన ఖాతాలో నగదు చేయడానికి వెళ్లిన ఒక ఖాతాదారులు నుండి గుర్తు తెలియని వ్యక్తు ల నగదు కాజేన ఘటన నల్లచెరువు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో చోటుచే సుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పులిమి వాండ్ల పల్లికి చెందిన రమణమ్మ బుధవారం మధ్యాహ్నం సమయం లో మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు యందు తన ఖాతాలో 52,000 నగదు జమ చేసేందుకు వెళ్ళిందని. జమ చేయి పత్రంలో వివరాలు పొందుప రుస్తూ లెక్క పెట్టిస్తామని చెప్పి నగదు కాజేశారని ఆలస్యంగా తెలుసుకున్న తను మోసపోయాను గ్రహించింది. స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు బాధితురాలు తెలిపారు.

## లారీ వెనుక లైట్ వెలగపోవటంతో ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**పరిగి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 544-ఈ కొడికొండ చెక్ పోస్ట్ -సిరా జాతీయ రహదారి పరిగి మండల కేంద్రంలోని యర్రగుంట రోడ్డు సమీపంలో ఆగి ఉన్న లారీని సోమవారం రాత్రి సమయంలో యర్రగుంట గ్రామానికి చెందిన రాజు(37) ముద్దిరెడ్డిపల్లిలో మగ్గం పని ముగించుకొని స్వగ్రామానికి చేరుకునే సమయంలో ఆగి ఉన్న లారీ వెనుక సైడ్ పార్కింగ్ లైట్స్ వెల్లగకపోవడంతో ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు అనంతరం మృతిదేహాన్ని హిందూపురంజిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది మృత్తిని తండ్రి నాగరాజు ఫిర్యాదు మేరకు లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎఎస్ఐ బాలరాజు తెలిపారు.

# మాకు ప్రాణహాని ఉంది కాపాడండి..

### సత్యనారాయణ రెడ్డి మరో కుట్రకు పాల్పడుతున్నాడు..
### జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితులు శ్రీలత రెడ్డి, శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డి



**అనంతపురం మేజర్ న్యూస్:** గత నవంబర్ 23 వ తేదీన అనంతపురం సాయి నగర్ మూడవ క్రాస్ లోని శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పై దాడి చేసి ఆసుపత్రి ని ధ్వంసం చేయడమే కాకుండా.. తమకు ప్రాణహాని తలపెట్టాడని సత్యనారాయణ రెడ్డి పై బాధితులు శ్రీలత రెడ్డి, శ్రీనివాస్, రఘునాథ్ రెడ్డిలు జిల్లా ఎస్పీ జగదీష్ కి ఫిర్యాదు చేశారు. వైసిపి ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, ఆయన తనయుడు భీమిరెడ్డి మద్దతుతోనే సత్యనారాయణ రెడ్డి ఈ విధమైన దౌర్జన్యకాండ కు తెగబడ్డారని వాపోయారు. ఆస్పత్రి ధ్వంసం కేసులో ఇంకా చాలామంది అరెస్ట్ కావాల్సి ఉందని, వారి ద్వారా తమపై హత్యాయత్నానికి పాల్పడేందుకు కుట్ర పన్నుతున్నట్లు వచ్చిన సమాచారం తమను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందన్నారు. అనంతపురం చరిత్రలోనే పట్టపగలు ఆసుపత్రి పై ఇంత విధ్వంసం ఎవరు చేయలేదని, వైసిపి నాయకుడని చెప్పుకుంటూ.. ఇంతటి దుర్మార్గానికి సత్యనారాయణ రెడ్డి పాల్పడ్డారన్నారు. తమపై మరోసారి దాడి జరగకుండా సత్యనారాయణ రెడ్డి అతనికి మద్దతుగా ఉన్న వైసిపి నాయకుల నుండి ఇతర దౌర్జన్య పరుల నుండి తమకు రక్షణ కల్పించాలని వారు జిల్లా ఎస్పీ జగదీష్ కి లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. అలాగే సత్యనారాయణ రెడ్డి కేవలం బిల్డింగ్ రెంటల్ పార్ట్నర్ మాత్రమే అని, తమకు 10 సంవత్సరాల లీజ్ అగ్రిమెంట్ ఉండటంతో పాటు మిగిలిన అన్ని అంశాలలో కూడా చట్టబద్ధమైన హక్కులు తమకే కలిగి ఉన్నాయన్నారు. గత నెలలో జరిగిన దౌర్జన్యకాండలో తాము త్రుటిలో తప్పించుకున్నామని, సత్యనారాయణ రెడ్డి చేసిన ఆకృత్యాల గురించి ఆరా తీయాలని కోరారు. ప్రస్తుతం సత్యనారాయణ రెడ్డి ఉన్న ఇంటిని కూడా ఆయన కబ్జా చేసిందే అని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఎంతోమందిని ఆయన వేధిస్తున్నాడని, అతని నుండి బాధితులకు రక్షణ కల్పించాలని కోరారు.

## అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు వారి డిమాండ్లపై సిడిపిఓ పద్మావతికి పత్రం

**కంబదూరు మేజర్ న్యూస్:** మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు వారి డిమాండ్లపై సిడిపిఓ పద్మావతి వినతి పత్రం అందజేసిన యూనియన్ లీడర్లు యూనియన్ లీడర్లు నిర్మల మాట్లాడుతూ ఈనెల అనంతపురం కలెక్టరేట్ వద్ద ఈనెల 12వ తేదీ అంగన్వాడీల మహా ధర్నా ప్రతి అంగన్వాడీ టీచర్, మరియు హెల్పర్లలు, అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు, అనేక సేవలు అందిస్తున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదు అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం కోసం అనంతపూరంలో ఈనెల 12న కలెక్టరేట్ వద్ద మహా ధర్నాకు కంబదూరు మండల వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్కరూ రావాలని కోరారు.

## ఈనెల 11న సర్వసభ్య సమావేశం...

### సంబంధిత అధికారులు తప్పక హాజరు కావాలి... ఎంపీడీవో గంగావతి



రామగిరి మేజర్ న్యూస్ : రామగిరి మండలం ప్రజా పరిషత్ మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 11వ తేదీన రామగిరి లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది అని ఎంపీడీవో గంగావతి పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ మండల ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు ఆప్షన్స్ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచ్లు, మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు ఈ సమావేశాలకు తప్పక హాజరు కావాలని ,అదేవిధంగా తమ వెంట అజెండాలో జతపరచబడినవి మరియు సమావేశంనకు అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికతో పూర్తి సమాచారం తీసుకొని తప్పక హాజరు కావాలని కోరారు.

## పోతుకుంట గ్రామంలో విద్యార్థుల సేవా స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం (01-12-2025 నుండి 07-12-2025) రెండవ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ డా. డి. మల్లికార్జున పర్యవేక్షణలో, ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు నాయకత్వంలో వాలంటీర్లు సేవా భావంతో రామాలయం నుండి మసీదు వరకు అనేక పరిసరాలు, పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలు, అంజనేయ స్వామి ఆలయం, వెంచర్ కాలనీ, గుడివీధి తదితర ప్రాంతాల్లో చెత్త, వ్యర్థ పదార్థాలు తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ర్యాలీ ద్వారా గ్రామ ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణ, ఆరోగ్య సురక్షిత చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ. నాగవేణి, పంచాయతీ కార్యదర్శి రామగౌని మురళీ గౌడ్,అంగజాల రాజు పాల్గొని వాలంటీర్ల సేవా కార్యాచరణను అభినందించారు. ఎ. రాజశేఖర్ రోజంతా వాలంటీర్ల వెంటే ఉంటూ వారికి మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సహించారు. మరియు గ్రామస్తులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గురుకులం అతిథి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

### - టిడిపి రాష్ట్ర అధ్యక్షుని కోరిన ఉపాధ్యాయులు



రామగిరి మేజర్ న్యూస్: బిసి గురుకులాల్లో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులను ఉపాధ్యాయ సంఘం నాయకులు కోరారు. మంగళవారం విజయవాడలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల రాష్ట్ర అతిథి ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు సత్యసాయిజిల్లా ఉపాధ్యాయులతో కలిసి తమ సమస్యలను టిడిపి నేతలకు తెలియజేశారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. రవిచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 110 బీసీ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న అతిథి ఉపాధ్యాయుల తరఫున వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతిథి ఉపాధ్యాయులు 10, 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ, జీవో నంబర్లు 23, 28 ప్రకారం ప్రభుత్వం నిర్ణయించిన 800 కాంట్రాక్ట్ పోస్టులు తమకే కేటాయించాలని, ఈ మేరకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిందిగా వారు కోరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, సమస్యను తక్షణమే శాఖ మాత్యురాలు సవితమ్మ దృష్టికి తీసుకువెళ్తామని, అతిథి ఉపాధ్యాయులకు న్యాయం చేయడానికి పార్టీ కట్టుబడి ఉన్నదని హామీ ఇచ్చారు. సంఘం నాయకులు తమ సమస్యలపై పార్టీ స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాల రెగ్యులర్ ప్రిన్సిపాల్‌గా డాక్టర్ పద్మశ్రీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తాత్కాలిక ప్రిన్సిపల్ గా ఉన్న డాక్టర్ పూజారి పద్మశ్రీకి పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ కళాశాల విద్యాశాఖ డైరెక్టర్ నారాయణ భరత్ గుప్తా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ హోదాలో ఉన్న నాగలింగ రెడ్డి ఆర్జేడిగా పదవి విరమణ చేశారు. దీంతో తాత్కాలిక ప్రిన్సిపాల్ గా ఉన్న పద్మశ్రీకి పూర్తి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## డిసెంబర్ -14 వరకు పీఎం ఆవాస్ యోజన జియో ట్యాగింగ్ కు అవకాశం ఉంది

### ఏ ఒక్కరు నష్టపోకుండా టిడిపి నాయకులు చొరవ తీసుకోవాలి

### ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచన

ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై 2.0) పథకం కింద జియో టాకింగ్ చేయని వారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచించారు. ఇదే అంశానికి సంబంధించి ధర్మవరం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పీఎం ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసినవారికి, ఇంకా దరఖాస్తు చేయని అర్హులైన లబ్ధిదారులకు డిసెంబర్ 14 వరకు గడువు పొడిగించినట్లు శ్రీరామ్ తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని సచివాలయాల్లో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా తమ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవడం తప్పనిసరి అన్నది ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్లకు జియో ట్యాగింగ్ అన్నది తప్పనిసరిగా అవసరమని... జియో ట్యాగింగ్ చేయించుకోకపోతే లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. వీటిపై నాయకులు, కార్యకర్తలు నేటి నుంచే ప్రజాక్షేత్రంలోకి వెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. దరఖాస్తుకు ఎలాంటి పత్రాలు అవసరం అలాగే జియో ట్యాగింగ్ కు ఏమి ఉండాలన్నది వారికి తెలియజేయాలన్నారు. సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించి ఎవరు నష్టపోకుండా చూడాలని శ్రీరామ్ సూచించారు. 14వ తేదీ వరకు నాయకులు, కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో ఉండి ఈ పథకం పై దృష్టి



సారించాలని ఆదేశించారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్

ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్సలు పొందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ అందజేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి రూ. 4.77 లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు పరిటాల శ్రీరామ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవలు కొన్ని సందర్భాల్లో అందక చాలామంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ఉదారంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం అందిస్తున్నారన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎప్పుడు లేని విధంగా చాలామందికి ఈ సాయం అందిందని శ్రీరామ్ తెలిపారు. పార్టీలకు అతీతంగా ఈ సాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య రాళ్లపల్లి షరీఫ్, బీరే గోపాలకృష్ణ మహేష్ చౌదరి పరిసే సుధాకర్ ఫణి కుమార్ ,సందా రాఘవ,విజయ్ సారథి, తలారి చంద్రమోహన్ బాబు, నాగూర్ హుస్సేన్, జింకా పురుషోత్తం, తదితరలు పాల్గొన్నారు.

## సాయినగర్‌లో రోడ్డు విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

సత్యసాయి ప్రతినిది, మేజర్ న్యూస్ : పట్టణంలోని సాయినగర్ ప్రాంత ప్రజలను ఏళ్ల తరబడి వేధించిన లో-వోల్టేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. పశువుల ఆసుపత్రి పరిసరాల్లో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ సమస్య కారణంగా ఇంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోవడం వరకూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో పలువురు నాయకులను అడిగినా పరిష్కారం లభించకపోగా, 05 జనవరి 2022న అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి 'గుడ్ మోర్నింగ్' ప్రోగ్రామ్ పేరిట ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు. ఈ నేపథ్యం మధ్య ప్రజలు తమ సమస్యను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకురాగానే మంత్రి వెంటనే స్పందించి, సాయినగర్‌లో కొత్త డీపీ ఏర్పాటు చేయించడంతో పాటు పట్టణంలోని మరో నాలుగు చోట్ల ఉన్న లో-వోల్టేజ్ సమస్యలను మార్చించి శాశ్వత పరిష్కారం కల్పించారు. అంతేకాక, అదే వార్డులో గత ప్రభుత్వ కాలంలో సగం వరకు మాత్రమే వేసిన సీసీ రహదారితో ప్రజలు



ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన మంత్రి వెంటనే ఆ రోడ్డును పూర్తిచేయించేలా చర్యలు తీసుకోవడంతో ప్రజలకు ఎంతో ఉపశమనం లభించింది. ఈ అభివృద్ధి పనులను బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు అధికారికంగా ప్రారంభించగా, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న రెండు కీలక సమస్యలు ఒకేసారి పరిష్కారమవడంతో స్థానిక ప్రజలు మంత్రి సత్య కుమార్ యాదవ్ కి మరియు హరీష్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## మెనూ అమలు, విద్యార్థుల భద్రతలో నిర్లక్ష్యం వహించవద్దు

### ఎస్టి సంక్షేమ హాస్టల్ వార్డెన్లు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ సమావేశంలో రాష్ట్ర కమిషన్ సభ్యులు వెంకటప్ప



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోని ఎస్టి సంక్షేమ హాస్టల్లు, గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార అందించి... వారి భద్రతలో ప్రిన్సిపల్, వార్డెన్ లో నిర్లక్ష్యం వహించవద్దని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప ఆదేశించారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి శ్రీనివాసరావుతో కలసి జిల్లా కార్యాలయ అధికారులు, ఎస్టీ సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలల వార్డెన్లు, ప్రిన్సిపల్స్ తో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు వెంకటప్ప మాట్లాడుతూ హాస్టల్స్, గురుకుల పాఠశాలలో అత్యధికంగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఎస్టి పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, వారిని వార్డెన్లు, ప్రిన్సిపల్స్ సొంత పిల్లలుగా చూసుకోవాలని... విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. స్థానికంగా నివాసం ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రత పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని... విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించద్దని... విద్యార్థులను మంచి విద్య, వసతిని కల్పించి వారి ఉన్నత స్థాయికి చేరుకునేలా తీర్చిదిద్దాలని సూచించారు. హాస్టల్స్, గురుకుల పాఠశాలలో ఏవైనా సమస్యలుంటే.. తన దృష్టికి తీసుకొస్తే.. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వెంకటప్ప తెలిపారు.విధి నిర్వహణ, విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు కూడా పలువురు పాల్గొన్నారు.

## తాడిమర్రి నరసింహునికి 50 కేజీల బెల్లం పానకంతో అభిషేకం



తాడిమర్రి మేజర్ న్యూస్ : శాలి వాహన వీధిలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో, ప్రదోషకాలం త్రయోదశిని పురస్కరించుకుని మంగళవారం అత్యంత వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి 50 కిలోల (కేజీల) బెల్లం పానకంతో విశేష అభిషేకాన్ని నిర్వహించారు. సంప్రదాయాన్ని అనుసరించి, త్రయోదశి తిథి ప్రదోష కాలంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో పాటు 50 కేజీల బెల్లం పానకాన్ని ఉపయోగించి ప్రత్యేక అభిషేకం చేశారు. ఈ అపురూపమైన అభిషేకాన్ని దర్శించడానికి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఆలయ పూజారులు వేద మంత్రాలను పఠిస్తూ శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అభిషేకం అనంతరం, లోక కల్యాణార్థం మరియు భక్తుల క్షేమం కోసం ఆలయ ప్రాంగణంలో శ్రీ నరసింహస్వామి పాశుపతాస్త్ర హోమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ హోమంలో పాల్గొని, పూర్ణాహుతి సమయాన దైవనామ స్మరణ చేయడంతో భక్తులలో భక్తి భావం మరింత పెరిగింది ఈ సందర్భంగా, ఆలయానికి దాతలు నూతనంగా సమర్పించిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ విగ్రహాలకు కూడా ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు. భవిష్యత్తులో జరిగే ఊరేగింపులు, పండుగ కార్యక్రమాలలో ఈ నూతన ఉత్సవ విగ్రహాలను వినియోగించనున్నారు. అభిషేకం కోసం ఉపయోగించిన బెల్లం పానకాన్ని తీర్థ ప్రసాదంగా భక్తులందరికీ పంపిణీ చేశారు. ఈ తీర్థాన్ని స్వీకరించడానికి భక్తులు క్యూలో నిలబడి, స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

## మండల వ్యవసాయఅధికారి, ఉద్యాన అధికారి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం..



**కూడేరు మేజర్ న్యూస్:–** మండలం కేంద్రంలోని రైతు సేవా కేంద్ర సిబ్బంది సిబ్బంది తోసమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ముఖ్యంగాపీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ రబి 2025– 26 క్రాఫ్ట్ ఇన్సూరెన్స్,గురించితెలియజేశారు.రస్కలెవెల్ రైతన్న మీకోసం వర్క్ షాప్ గురించి క్రాప్ ఇన్సూరెన్స్వారోత్సవాలు గురించితెలియజేశారు ఈ సందర్భంగా మండల ఉద్యాన అధికారి మాట్లాడుతూ ఏపీఎంఐపి పి ఐ ర్ వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కే దిలీప్ రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## పిటిఎం మీటింగ్ కు ఆహ్వాన పత్రికలు పంచిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



**కుందుర్పి(మేజర్ న్యూస్)** ఈనెల ఐదున బుధవారం జరగబోయే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు హాజరుకావాలని సర్పంచ్, గ్రామపెద్దలను మరియు విద్యార్థుల తల్లిదండ్రులను అపిలేపల్లి హైస్కూల్ ఉపాధ్యాయు బృందం ఆహ్వానించారు. ఈనెల 5వ బుధవారం ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వ,ఎయిడెడ్ విద్యాసంస్థల్లో మెగాపేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసింది ఈ సమావేశానికి విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామపెద్దలు కచ్చితంగా రావాలంటూ ఆపిలేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బీసీ తిమ్మప్ప ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ పద్మక్క మారుతీలు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ఆహ్వానించారు.

## హరీష్ పాఠశాలలో ఘనంగా ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకల వాండ్లపల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాల లో కంప్యూటర్ టీచర్ పూజిత ఆధ్వర్యంలో మంగళవారం ప్రపంచ కంప్యూటర్ అక్షరా స్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం.ఎస్ కిరణ్ మాట్లాడుతూ సమాజంలో కంప్యూ టర్లు పోషిస్తున్న కీలక పాత్రను ప్రస్తుతం మనందరం గుర్తు చేసుకోవచ్చని, కంప్యూటర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థ వంతంగా ఉపయోగిం చగల జ్ఞానం, సామర్థ్యంగలవని చెప్పారు. నేటి ప్రపంచంలో కంప్యూటర్లు మన జీవితంలో ఒక అంతర్భాగంగా మారాయని, విద్య, వైద్యం, వ్యాపారం, సమాచార మార్పిడి వంటి అన్ని రంగాలలో కంప్యూటర్లు కీలక పాత్ర పోషిస్తున్నా యన్నారు. కావున మహిళలు, పిల్లలు కూడా డిజిటల్ ప్రపంచంలో భాగమ య్యేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. ప్రతి విద్యార్థి కంప్యూటర్ నైపు ణ్యాలను నేర్చుకోవడా నీనికి ప్రయత్నించా లని సూచించారు. విద్యార్థి దశనుండే కంప్యూటర్ పై పట్టు సాధించాలన్నారు. కాగా విద్యార్థులు చేసిన సాంకేతిక పరికరాలు ఆకట్టుకు న్నాయి. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొంకల్లు గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా జ్యోతుల మహోత్సవం



**గుడిబండ మేజర్ న్యూస్:–** మండలంలో వెలసిన ఆంజనేయ స్వామి వారికి కొంకల్లు గ్రామస్తులు హనుమాన్ జయంతి సందర్భంగా జ్యోతులను నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు రాజకీయ నాయకులు గ్రామస్తులు హనుమాన్ భక్తాదులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**-రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు, నాయకులు**



**మడకశిర,, మేజర్ న్యూస్:** ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ కళ్ళుమరి నాగరాజు తెలిపారు. స్థానిక పట్టణంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,, వైసీపీ పార్టీలో సమన్వయం లేని సమన్వయకర్త లక్కప్ప సాక్షి పాంప్లెట్ ఉంది కదా అని ఫోటో వేయించుకొని పిచ్చి రాతలు రాయిస్తే సహించేది లేదనన్నారు. మీరు మీ సొంతంగా కల్పిత కథలను రాసుకొని ఆ రాసుకున్న బురదను కూటమి ప్రభుత్వం పై చల్లాలని చూస్తే సహించేది లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో నియోజకవర్గంలో శాంతిభద్రతలతో ప్రశాంత వాతావరణం నెలకొందన్నారు.ప్రస్తుతం నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విగాతాలు కల్పించడం వంటి కార్యక్రమాలు ఎక్కడ జరిగిన దాఖలాలు లేవన్నారు. మడకశిర పర్యటనకు వచ్చిన హోం మంత్రి అనిత మడకశిరకు పోలీస్ సబ్ డివిజన్ ఏర్పాటు చేస్తానని ఎక్కడ హామీ ఇవ్వడం జరగలేదని, ఒకవేళ మంత్రిఅనిత మాట్లాడిన వీడియోలు నీ దగ్గర ఉంటే చూపించగలవా లక్కప్ప అంటూ వారు ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంటే ప్రజలు కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలబడతారే అనే అభద్రత భావంతో ఉనికిని కాపాడుకోవడం కోసం మీరు పడుతున్న ఆరాటం మానుకోవాలన్నారు, మడకశిర నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక అయినా మడకశిర ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం , ఆ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పట్టుదలతో దశాబ్దాల కలగా ఉన్న మడకశిర రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటును సాధించామన్నారు. మడకశిరకు పరిపాలన సౌలభ్యం కోసం సబ్ డివిజన్ అవసరమని మడకశిర ప్రాంత వాసులు ధర్నాలు చేసిన దాఖలాలు లేవన్నారు. మీరు సొంతంగా ఊహించుకొని అబూత కల్పనాలను మీ పాంప్లెట్లో రాసుకుంటే దానికి సరైన రీతిలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటిగా వక్కలిగా కార్పొరేషన్ చెర్మన్ లక్ష్మి నారాయణ, మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు, పట్టణ కన్వీనర్ నాగరాజు, మడకశిర తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుతి, నాయకులు పాల్గొన్నారు.

## జనన సర్టిఫికెట్‌లో గోల్ మాల్

**కొమరేపల్లి పంచాయతీలో ఏడాదికి 3982 బర్త్ సర్టిఫికెట్లు మంజూరు**

**లాగిన్ ఎంతమంది దగ్గర ఉందో తేల్చే పనిలో విచారణ అధికారులు**

**అగళి మేజర్ న్యూస్:** సామాన్య ప్రజలు గ్రామ సచివాలయానికి వెళ్లి జనన మరణ ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది .21 రోజుల వరకు పంచాయతీ సెక్రటరీలు మంజూరు చేస్తారు. 21 రోజులు దాటితే డి ఎం హెచ్ ఓ నుంచి అప్రూవల్ కావాల్సి ఉంటుంది, అదే ఏడాది తర్వాత అయితే ఆర్డీవో పర్మిషన్ కు కొన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ చేసుకుని ఎదురుచూడాల్సి ఉంటుంది. మండల పరిధిలోని కొమరేపల్లి గ్రామ సచివాలయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో ఎక్కడ పుట్టిన ఇక్కడ జనన సర్టిఫికెట్లను మంజూరు చేశారు. దీంతో ఆ పంచాయతీకి చెందిన లాగిన్ ఎంతమంది దగ్గర ఉందో నిగ్గు తేల్చే పనిలో విచారణ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో జనవరి 2025 నుంచి అక్టోబర్2025 వరకు కొమరేపల్లి పంచాయతీలో 3982 జనన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసి పంపిణీ చేశారు. ఈ సర్టిఫికెట్లను ఒక ఏడాది తర్వాత



రిజిస్టర్ చేసి ఆర్డీవో పర్మిషన్తో జనన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేశారు. ఇప్పటికీ 129 జనన ధ్రువీకరణ పత్రాలు లాగిన్ లో సిద్ధంగా ఉన్నాయి. అయితే వీటికి ప్రస్తుతం పని చేస్తున్న పంచాయతీ సెక్రెటరీ మహేష్ కు ఓటీపీలు వెళ్లడంతో నేను రిజిస్టర్ చేయలేదని వాటిని నిలుపుదల చేశాడు. కొమరేపల్లి పంచాయతీకి సెప్టెంబర్ 14,2025 పంచాయతీ సెక్రెటరీగా మహేష్ చార్జ్ తీసుకున్నాక లాగిన్ మార్చుకోవడంతో 129 జననపత్రాలు ఆగిపోయాయి. మహేష్ పదవీ బాధ్యతలు చేపట్టాక ఒక్క జనన పత్రం మాత్రమే రిజిస్టర్ చేశాడు. ఈ తరుణంలో తేదీ 9.9. 2025లో కొమరేపల్లి గ్రామ సచివాలయంలో వినాయ క్ కుమార్ గుప్త అనువారు జనన ధ్రువీకరణ పత్రం తీసుకోవడంతో ఆశిష్ గుప్తా అనేవారు చీఫ్ రిజిస్టర్ ఆఫ్ బర్త్ అండ్ డెత్ విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ వారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు. దీంతో రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు జిల్లా జననా మరణ రిజిస్టర్ చీఫ్ రిజిస్టర్ డిఎంహెచ్ఓ పోయిరాజా బేగం ఆదేశాల మేరకు జిల్లా నుంచి జనన మరణ స్టాటిస్టికల్ ఆఫీసర్ జిల్లా నోడల్ అధికారి కళాధర్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ గురు రాజేంద్రప్రసాద్ మరియు అసిస్టెంట్ ఆఫ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సూర్యనారాయణ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల గోల్మాల్పై కొమరేపల్లి గ్రామ సచివాలయానికి మంగళవారం వచ్చి పంచాయతీ సెక్రటరీలతో ఆరా తీస్తూ విచారణ చేపట్టారు. ఈ పంచాయతీలో ఇప్పటివరకు పంచాయతీ సెక్రటరీలుగా పోతులయ్య, వరదరాజులు, ఏఎస్ రాజు నాయక్, ఫణిరాజ్, అశోక్,రమ్య మహేష్, పనిచేసిన వారిలో ఉన్నట్లు గుర్తించారు. అయితే కొమరేపల్లి పంచాయతీ సచివాలయం లాగిన్ ను ఎంతమంది వాడారో గుర్తించే పనిలో ఉంటూ, నివేదికలను ఉన్నతాధికారులకు పంపించి దుర్వినియోగం చేసిన ఆఅధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడానికి విచారణ అధికారులు చర్యలు చేపట్టారు.

## ట్రాక్టర్ ఢీ కొని టీడీపీ కార్యకర్త మృతి

- **టీడీపీ కార్యకర్త గంగులప్ప మృతి అత్యంత బాధాకరం**
- **పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** గొర్రెల పెంపకం కోసం వెళ్లి రోడ్డు పక్కన నిలబడి ఉన్న పెద్దగుట్లపల్లికి చెందిన గొర్రెల కాపరి టీడీపీ కార్యకర్త గంగులప్పను ట్రాక్టర్ డీ కొని మృతి చెందారు. ట్రాక్టర్ ఢీకొని చావు బతుకుల మధ్య ఉన్న గంగు లప్పను స్థానికులు గుర్తించి హుటాహు టిన ఓడి చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఇందుకు జరిగిన సంఘటనపై మృతుని బంధువులు తెలిపిన వివరాల మేరకు ఓ.డి చెరువు మండలం పెద్దగుట్ల పల్లి వద్ద టీడీపీ కార్యకర్త గొర్లకాపరి గంగులప్పను గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీ కొనడంతో మృతి చెందాడని భార్య రమణమ్మ ,కుమారుడు రమణ ,కుమార్తె శిరీష తెలిపారు. మృతిపై ఓడి చెరువు పోలీసులు కేసు నమోదు చేసుకుని పంచనామా నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**టీడీపీ కార్యకర్త గంగులప్ప మృతి అత్యంత బాధాకరం..**
**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**

మృతుడు గంగులపు కుటుంబాన్ని పరామర్శించిన ఓడి చెరువు టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్ట ఓబుల్ రెడ్డి. ట్రాక్టర్ డీ కొని టీడీపీ కార్యకర్త గంగులప్ప మృతి చెందడం అత్యంత బాధాకరమని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన అత్యంత బాధాక రమని అన్నారు. ప్రమాద ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను గుర్తించి బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని పోలీసులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ ద్వారా ఆదేశించారు. మృతుని కుటుం బానికి అన్ని విధాలుగా అండగా ఉండి పార్టీపరంగా బీమా పరిహారంతో పాటు ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మృతుని కుటుంబా నికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుని కుటుంబాన్ని మండల టీడీపీ నాయకులు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, మాజీ జెడ్పీటీసీ పిట్టా ఓబుల్ రెడ్డి, ,ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ నాయక్ , బిజెపి నాయకులు శరత్ కుమార్ రెడ్డి,పెద్దగుట్లపల్లి కి చెందిన రెడ్డప్ప రెడ్డి ,బ్రహ్మానంద రెడ్డి ,మల్లికార్జున లు మృతిని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# గుడిపల్లి రిజర్వాయర్‌తో ఎవరికీ నష్టం రానివ్వం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత - ప్రజలతో చర్చించాకే గుడిపల్లి రిజర్వాయర్ పై తుది నిర్ణయం
- రూ.4.50 కోట్లతో సోమందేపల్లి లో అభివృద్ధి పనులు
- సీఎం చంద్రబాబు వల్లే రాయలసీమకు తాగు, సాగు నీరు లభ్యం
- మండలాల వారీగా అభివృద్ధి పనులపై చర్చ రెడీ - మంత్రి సవిత సవాల్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గంలోని గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎవరికీ నష్టం రానివ్వబోమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత , జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై ప్రజలతో చర్చించిన తరవాతే ముందుకెళతామన్నారు. త్వరలో పెనుకొం డకు మరిన్ని పరిశ్ర మలు రాబోతున్నా యని వెల్లడించారు. నియోజక వర్గంలో మండలాల వారీగా జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. మండలం లోని గుడిపల్లి గ్రామం నుంచి తుంగోడు వరకూ చేపట్టిన రూ.2.80 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి సవిత మంగళ వారం భూమి పూజ చేశారు. ఈ సందర్భం గా నిర్వహించిన సభలో ఆమె మాట్లా డుతూ సోమందేపల్లి మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.4.50 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు, 40 గోకులం షెడ్లు నిర్మించామన్నారు. జేజేఎం పథకం ద్వారా మండలంలో తాగు నీటి కల్పనకు రూ.3.33 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. సోమందేపల్లిలో రెండుసార్లు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ గండిపడితే యుద్ధప్రాతిపదికను మరమ్మతులు చేశామ న్నారు. సోమందేపల్లి లో రూ.50 లక్షలు వెచ్చించి నూతన ఆసుపత్రి భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. నాగినాయని చెరువు గ్రామంలో ఎస్టీ హాస్టల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమందేపల్లి లో కాపు, బీసీ భవనాల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయిం చామని, ఇందుకు సంబంధించిన ప్రతిపా దనలు సైతం ప్రభు త్వానికి పంపామని వెల్లడించారు. డీఆర్డీయే-వెలుగు ద్వారా 26,852 మంది మహిళలకు రూ.242 కోట్లకు పైగా అందజేశామన్నారు. మండలంలో 80 నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో రూ.29 లక్షల విలువ చేసే మగ్గం పనిముట్లు అందజేశామన్నారు. 164 మంది చేనేత లతో స్మాల్ క్లస్టర్ ఏర్పాటు చేసి, రూ.కోటీ 16 లక్షలు అందజేశామన్నారు. ఇవేకాకుండా, మరెన్నో అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి సవిత తెలిపారు.

### గుడిపల్లి వాసులకు ఇబ్బందులు రానివ్వం

గుడిపల్లి రిజర్వాయర్ తో ఎటువంటి ఇబ్బందులూ ఉండవని మంత్రి సవిత స్పష్టం చేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, అధికా రులతో కలిసి గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై చర్చిస్తామ న్నారు. గుడిపల్లి వాసులతో చర్చించిన తరవాతే రిజర్వాయర్ నిర్మాణంపై తుది నిర్ణయం తీసుకుంటా మన్నారు. సీఎస్ఆర్ ఫండ్ల కింద గుడిపల్లి పంచాయతీలో రూ.35 లక్షలు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపట్టిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు అపర భగీరథుడని, ఆయన వల్లే రాయలసీమలో తాగు, సాగు నీరందుతోందని మంత్రి సవిత తెలిపారు. గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం వల్ల మడకశిర, హిందూపురానికి తాగు, సాగునీరందు తోందని వెల్లడించారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నా రన్నారు. త్వరలో మరిన్ని పరిశ్రమలు పెనుకొండకు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతి నిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో గుడిపల్లి వాసులు పాల్గొన్నారు.

### మండలాల వారీగా అభివృద్ధికి చర్చకు రెడీ

కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలలో పెనుకొండ నియోజక వర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అన్ని డిపార్టుమెం ట్లలోనూ అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. మండలాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనులపై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అర్హులైన పేదలందరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. త్వరలో ఇళ్లు, నూతన పెన్షన్లు, రేషన్ కార్డులు అందజేయ నున్నామన్నారు. తమది మంచి ప్రభుత్వమని, చెప్పని హామీలను సైతం అమలు చేస్తున్న కూటమి సర్కార్ కు ప్రజల మద్దతు ఎంతో అవసరమన్నారు. సోమందేపల్లి మండలంలో 2014-19 మధ్య ఎనిమిది రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ ప్రభుత్వం పట్టించుకో కపోవడంతో ఆ రోడ్ల నిర్మాణాలు ఎక్కడవక్కడ నిలిచిపోయావన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో ఆ రోడ్ల నిర్మాణాలకు కదలికి వచ్చిందని, వచ్చే మార్చి నాటికి పూర్తి చేస్తామని మంత్రి సవిత తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



## అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మైనింగ్ అధికారులకు ఫిర్యాదు

### మార్కెట్ యార్డ్ చైర్మన్ పూలశివ ప్రసాద్

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలో అర వాండ్లపల్లి తండా సమీపంలో గట్లు వద్ద ఇటీవల నూతనంగా నిర్మించిన మార్కెట్ యార్డ్ సమీపంలో సమీపంలోఅక్రమ మైనింగ్ నిర్వహిస్తు న్నారని తెలుసుకొని మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ పాటు జనసైనికులు అక్రమ మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలన పరిశీలించడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం. ఒక హెక్టారుకు అనుమతి ఉందని. మిగిలిన ప్రాంతానికి ఇటువంటి అనుమ తులు లేవని, వారు నిర్వహించేది అక్రమ మైండింగేనని అధికారులు కూడా వివరించినట్లు జనసేన నాయకులు తెలిపారు. వందల ఎకరాల్లో అక్రమ మైనింగ్ జరుగుతోంది. సంబంధిత మైనింగ్ నిర్వాహకులతో విషయం అడిగితే మీకు చేతనైంది ఎవరికి ఫిర్యాదు చేసుకుంటారు చేసుకోండని ఎదురు ప్రశ్నించినట్లు వివరించారు. మైనింగ్ ప్రాంతానికి ఎటువంటి అనుమతులు లేకపోగా నిరంతరం అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని ఈ విషయంపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు మంగళవారం సంబంధిత మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు. వాస్తవాలను పరిశీలించి అక్రమ మైనింగ్ పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హామీ చినుకులు తెలిపారు సత్య సాయి జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలోనే గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన అక్రమ మైనింగ్ నిర్వహిం చడం జరుగుతుంది. ప్రతిరోజు ఉన్నతాధి కారులు ఈ రోడ్డు మార్గంలో ఉన్న వెళుతున్న చూసి చూడనట్లు వ్యవహరించడం అనేక ఆరోపణలకు ఊతమిస్తున్నట్లు మేర్పడుతున్నట్లు వ్యక్తం అవుతుంది. ఇదిలా ఉండగా అనుమతులు మంజూరు చేసిన దానికన్నా 100 రెట్లు ఎక్కువ మైనింగ్ని ర్వహించ డంలో ఆంతర్యం ఉందని నాయకులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ మైనింగ్ పై విచారణ చేసి నిజానిజాలను బట్టబయలు అక్రమ మైనింగ్ పైచేయవ లసిందిగా మైనింగ్ అధికారులను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్ల మాడ మండల కన్వీనర్ బడిసం మహేష్, ఎస్. రాము, ముత్యాల కరుణాకర్, జనసేన నాయకులు ప్రభాకర్, మల్లికార్జున.తదితర నాయకుల ఉన్నారు.

# ఉపాధి హామీ ఫామ్ పాండ్లు, డ్రిప్, ఉద్యాన పంటలను విస్తృతంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్

## అధిక సాంద్రత పద్ధతి -ఆధునిక సాంకేతికతతో రైతు ఆదర్శంగా మారిన రాసింపల్లి





**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ కొత్తచెరువు మండలం లో విస్తృత పర్యటన నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫామ్ పాండ్లు, ఉద్యాన పంటలు, డ్రిప్ సదుపాయాలు తదితర కార్యక్రమాలను పరిశీలించి, అమలు పరిస్థితులను రైతులను, అధికారులను తెలుసుకున్నారు. కొత్తచెరువు మండలంలోని నారేపల్లిలో రైతు భాస్కర్ రెడ్డి, కొత్తపల్లి మండలం చిన్నరాయనపల్లిలో రైతు కృష్ణయ్యకు సంబంధించిన ఫామ్ పాండ్లు, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు కలెక్టర్కు వివరిస్తూ తాను ఎకరాకు 400 మొక్కలు నాటే అధిక సాంద్రత పద్ధతిలో మామిడి సాగు చేస్తున్నట్లు, మొత్తం నాలుగు ఎకరాల్లో 1600 చెట్లు నాటినట్లు తెలిపారు. బంగినపల్లి భౌగోళిక గుర్తింపు రకం, హిమాయత్, అల్ఫాన్సు, కేసర్, బెంగుళూరు, సువర్ణరేఖ తదితర రకాల మామిడి చెట్లను సాగు చేస్తున్నట్లు వివరించారు. సేంద్రీయ పద్ధతిలో ఐదేళ్లుగా సాగుచేస్తూ అనేక రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని కింద పేర్కొన్న విధంగా అధికారులు కలెక్టర్‌కు వివరించారు.

**రైతు అమలు చేస్తున్న ఆధునిక పద్ధతులు:** ప్లాస్టిక్ మల్చింగ్ ద్వారా నేలలో నీటి నిల్వ పెంపు, బోర్డో పేస్ట్‌తో కాండం సంరక్షణ, చెట్లకు గాలి-వెలుతురు చక్కగా అందేందుకు వార్షిక కత్తిరింపులు, పండు ఈగ నివారణకు ఫ్రూట్ కవర్లు, ఎకరాకు ఆరు ఫ్రూట్ ఫ్లై ట్రాప్స్, పండ్ల వ్యర్థాలతో (ఉసిరి, కలబంద, ఆరెంజ్ మొదలైనవి) సేంద్రీయ ద్రావణాల తయారీ చేసి డ్రిప్ ద్వారా మొక్కలకు అందించడం లాంటి పద్ధతులు. ఈ రైతు పద్ధతులను ఆదర్శంగా తీసుకుని నారేపల్లి రైతు భాస్కర్ రెడ్డి కూడా నాలుగు ఎకరాల్లో అధిక సాంద్రత మామిడి సాగును ప్రారంభించారని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతికతను, డ్రిప్ సదుపాయాలను ఉపయోగించి పండ్ల తోటలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఉలవ వంటి పచ్చిరొట్టలు, నవధాన్యాలు భూమిలో కలపడం, వర్షపు నీటి కోసం ఇంకుడు గుంతలు నిర్మించడం వంటి చర్యల ద్వారా భూసారం పెరుగుతుందని, వ్యవసాయం లాభసాటిగా మారుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రైతులతో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ఆర్డీవో సువర్ణ, మండల ఉద్యాన అధికారి నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి నటరాజ్, తాసిల్దార్లు, ఉపాధి హామీ, ఉద్యాన వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కౌలు రైతులకు బ్యాంకు రుణాలు

# మంజూరు చేయాలి

### కౌలు రైతు సంఘం నాయకులు డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి, వారిని ఆదుకోవాలని ఏపీ కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేష్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించాలని కోరారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం, పంటల భీమా, సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల పేరున పంట కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. సంబంధిత వినతి పత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ బోగన్న గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, సీనప్ప, కొవ్వులు రైతు సంఘం నాయకులు రామాంజనేయులు, నాగవేణి, సుంకన్న, తిప్పమ్మ, భారతి, ఆంజనేయులు, కుల్లాయప్ప, నాగన్న, అనసూయమ్మ, ఎర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కౌశల్ పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలకు యలగల వంక విద్యార్థి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక జెడ్పిహెచ్ ఎస్ పాఠశాల విద్యార్థి హెచ్. సందీప్ (9వ తరగతి) పోస్టర్ ప్రజెంటేషన్ థీమ్ వన్ కోసం జిల్లా స్థాయి కౌన్సిల్ 2025 ఆన్లైన్ పరీక్ష పోటీల్లో రెండో స్థానంలో నిలిచి డిసెంబర్ 27న తిరుపతిలో జరుగునున్న రాష్ట్రస్థాయి కౌశల్ 2025 పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు రఘురాం తెలిపారు. ఒక మారుమూల గ్రామానికి చెందిన విద్యార్థిరాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు వెళ్లే విధంగా తరిఫీదిచ్చిన భౌతిక రసాయన శాస్త్ర టీచర్ సూరిబాబును, ఎంఈఓ మల్లారెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు మరియు సహో ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 27 తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, శంకర్ రెడ్డి, వనిజ, రజిని, సత్యనారాయణరెడ్డి, చిత్తప్ప, యు శ్రీనివాసులు, వెంకటేష్ నాయక్, గంగాధర్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రైతులను రోడ్డుపై నిలబెట్టిన చంద్రబాబు

### కూటమి ప్రభుత్వంలో అన్నదాత కష్టాలు వర్ణనాతీతం

### 18 నెలలుగా ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేని దయనీయం

### వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరిక



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగం రోడ్డుపై నిలబడే పరిస్థితి తెచ్చారని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక 18 నెలల నుంచి ఏ పంటకూ మద్దతు ధర కల్పించలేదని మండిపడ్డారు. మంగళవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతపురం జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి పాలనలో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని చెప్పారు. విత్తనం నుంచి ఎరువులు, పంట విక్రయం వరకు రైతాంగం రోడ్డెక్కే పరిస్థితులు తెచ్చారని విమర్శించారు. రైతుల కష్టాలు ఏ ప్రజాప్రతినిధికీ పట్టడం లేదని.. చెవులు, కళ్లున్నా వినలేని..చూడలేని స్థితిలో వాళ్లున్నారని విమర్శించారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలోనూ రైతులు తీవ్రంగా నష్టపోయారని..ఈ ఖరీఫ్‌లోనూ అదే పరిస్థితి వచ్చిందన్నారు. పంట మార్పిడి చేసుకున్నా గిట్టుబాటు ధరలు దక్కడం లేదని అన్నారు. ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలో ఈ ఏడాది లక్ష ఎకరాలు బీడుగా పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలు దిగుబడులు రావడం లేదని, వచ్చిన పంటను అమ్ముకుందామన్నా గిట్టుబాటు ధరలు ఉండడం లేదని చెప్పారు. కనీస మద్దతు ధర ప్రకటించినా ఒక్క పంటనూ మద్దతు ధరకు కొనుగోలు చేయలేదని మండిపడ్డారు. రైతులు మీసాలు మెలేసేలా చేస్తానని చంద్రబాబు చెబుతున్నారని, వాస్తవానికి కూటమి ప్రభుత్వం అండతో దళారులు మాత్రమే మీసాలు మెలేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాలో అరటి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రత్యేక రైళ్లు వేసి, సబ్సిడీలు అందించి అరటి, చీనీ పంటలను ఎగుమతి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో అరటి టన్ను రూ.30 వేలు పలికితే నేడు రూ.2 వేలకు పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని చురకలంటించారు. రైతులు రోడ్డుపాలవుతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 18 నెలలుగా ఏ పంటకైనా మద్దతు ధర కల్పించారా? అని అనంత ప్రశ్నించారు. జిల్లా రైతాంగం దయనీయ పరిస్థితుల్లో రోడ్డుమీదకు వస్తుంటే ప్రజాప్రతినిధులు మాత్రం ప్రతిపక్షాలను విమర్శించడానికి మాత్రమే పరిమితం అవుతున్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ధైర్యముంటే గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్దాం రండి అని సవాల్ విసిరారు. రాయలసీమను హార్టికల్చర్ బోన్‌గా కాదు.. రైతుల ఆత్మహత్యలకు నిలయంగా మార్చొద్దని అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. జిల్లాకు హంద్రీనీవా, తుంగభద్ర నుంచి నీళ్లు వస్తున్నా సరిగ్గా అందించలేని దద్దమ్మ ప్రభుత్వమిదని అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. చివరకు గేట్లు కూడా సరిచేయలేదన్నారు. ఇదేమంటే గత ప్రభుత్వంపై నెపం నెడుతున్నారని, 18 నెలలైనా ఇంకా గత ప్రభుత్వంపై విమర్శలా? అని చురకలంటించారు. రైతులు పండించిన అన్ని పంటలను కనీస మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అనంత వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్లు దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## పేలుడు పదార్థాలు అపహరణ

### దొంగల కోసం పోలీసులు దర్యాప్తు



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్:** మండలం కోనాపురం సమీపంలో ఉన్న కార్తికేయ ఎంటర్ప్రైజెస్ చెందిన గని సమీపంలో గోదాములో నిల్వ ఉంచిన దాదాపు 8,00,000/-విలువచేసే జలటిన్ స్టిక్స్ అపహరణకు గురి అయ్యాయి సంబంధిత యజమాని తెలిపిన వివరాల మేరకు భూగర్భ గనిలో ముడి ఖనేజాన్ని వెలికి తీసేందుకు జిలేటిన్ సిక్స్ సమీపంలో ఉన్న గదిలో లో ఉంచడం జరిగిందన్నారు మంగళవారం ఉదయం వచ్చి చూడగా గది వెనక భాగమున రంధ్రం చేసి అపహరించుకుపోయారన్నారు సంఘటన తెలుసుకున్న తాడపత్రి ఏఎస్పి రోహిత్ చౌదరి సిఐ రామసుబ్బయ్య క్లూస్ టీం తో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు అతిపెద్ద మొత్తంలో జల్కాన్ స్టిక్స్ అపహన గురి కావడం వలన చర్చనీయాంశంగా మారింది .

## మండలంలో అరటి తోటలను సందర్శించిన ఉద్యాన శాఖ అధికారులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అంకంపల్లి, దుద్దేకుంట గ్రామంలోని అరటి ఫ్రూట్ కేర్ ఆక్టివిటీపై ఉద్యాన అధికారి ఎం కృష్ణ తేజ అరటి మొదటి మరియు రెండవ పంట కోత జరుగుతున్న తోటలను సందర్శించి రైతులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అరటిపంట ప్రస్తుతం కిలో ఐదు నుంచి ఆరు రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు. కానీ అరటి క్వాలిటీ తో ఉన్నట్లయితే 8 నుంచి 12 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులకు తెలిపారు. బనానా క్వాలిటీ ఇంప్రూవ్మెంట్, ప్లాంట్ ప్రొటెక్షన్ మెసెర్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి సిగటక ఆకుమచ్చ తెగులు పై రైతులకు సూచనలు ఇచ్చారు. తెగులు ప్రారంభ దశలో పసుపు మచ్చలు ఏర్పడి తర్వాత బూడిద, గోధుమ రంగుకు మారి ఆకులు ఎండిపోతాయని వివరించారు. ఇది సోకకుండా ఉండాలంటే తోటలో కలుపు మొక్కలను తొలగించడమే కాకుండా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. తెగులు వ్యాప్తి మొదలైనప్పుడు మొదటి పిచికారి ప్రొపీక్ కొనజోల్ వన్ ఎంఎల్ లీటర్ నీటికి, రెండవ పిచికారి కార్బేండాజిమ్ ం మ్యాంకోజబ్ 1గ్రా / లీ నీటికి, మూడవ పిచికారీ ప్రొపికొనాజోలు ం మ్యాంకోజెబ్ మిశ్రమం 1.4 గ్రా /లీటర్ నీటికి, ఐదవ పిచికారీ పైరాక్లోస్ట్రోబిన్ 133 ం ఎపోనికొనాజోల్ 50 ఎస్.సీ ం మినరల్ ఆయిల్ పిచికారి చేయవలసింది రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఆర్ఎస్కే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో ప్రాంగణ నియామకాలు..

### ఎనిమిది మంది విద్యార్థులు ఎంపిక.. రూ. 4.75 లక్షల వార్షిక వేతనం...

### విద్యార్థులను అభినందించిన ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రాంగణ నియామకాలను జరిపి 8 మంది విద్యార్థులను సెలెక్ట్ చేశారు. వారికి వార్షిక వేతనం 4.75 లక్షలుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు విద్యార్థులను అబినంధిస్తూ.. మీ ఫీడ్ బ్యాక్ ను మీ జూనియర్స్ కు వివరించమని సూచించారు. కోర్ కంపెనీలో ఉద్యోగం సంపాదించడం ఆనందంగా ఉందని చెప్పారు. అలాగే ఉద్యోగాలు రాని విద్యార్థులు మరింత కష్టపడి వారి సామర్థ్యాలను పెంచుకోవాలని, ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులందరిని జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, ఆచార్య పి. ఆర్. భానుమూర్తి, డైరెక్టర్ అఫ్ ఇండస్ట్రియల్, ప్లేస్ మెంట్ ఆచార్య ఆర్. కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. వసుంధర అబినంధించారని జేఎన్టీయూఏ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జె. శ్రీనివాసులు తెలిపారు.



## పంటల బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మండల వ్యాప్తంగా రబీ పంటల భీమా వారోత్సవాలు



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పంటల బీమా పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ ఎస్ సత్యనారాయణ తెలిపారు. మండలంలోని వెంకటాంపల్లిలో మంగళవారం రబీ పంటల బీమా వారోత్సవాలను నిర్వహించగా ఏ డిఏఎస్ సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ తుపానులు, కరువు, అకాల వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట దిగుబడి నష్టపోయిన రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. వాతావరణ అంశాల ఆధారంగా సంభవించిన పంట నష్టాన్ని అంచనా వేసి బీమా పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు. ఎంపిక చేసిన పంటలను సాగు చేస్తూ నిర్ణీత సమయంలో ప్రీమియం చెల్లించి నమోదు చేసుకున్న కౌలు రైతులతో సహా రైతులందరూ ఈ బీమా పథకానికి అర్హులని గుర్తు చేశారు. జిల్లాలో రబీలో భాగంగా సాగు చేస్తున్న వ్యవసాయ పంటలైన వేరుశెనగ, జొన్న, మొక్కజొన్న, వరి, పప్పు శనగ రైతు 1.5 శాతం ప్రీమియం చెల్లించాలని తెలిపారు. బ్యాంకుల ద్వారా పంట రుణం తీసుకున్న రైతులు ఎంపిక చేసిన పంటలకు పంట రుణం పొంది ఉంటే సంబంధిత బ్యాంకు ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారని లేదంటే బీమా వద్దనుకుంటే ప్రీమియం తగ్గింపు నిలిపివేయమని కోరుతూ రాతపూర్వకంగా నిర్దేశిత గడువులోపు బ్యాంకులో సమర్పించాలని తెలిపారు. రుణం తీసుకొని రైతులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్, లేదంటే సచివాలయం, పోస్ట్ ఆఫీస్ ద్వారా వారి ఆధార్, భూమి కౌలు కార్డు పంట వేసిన ధ్రువపత్రాన్ని బ్యాంకు వివరాలకు సంబంధించిన పత్రాలను సమర్పించి ఆన్లైన్ ద్వారా ప్రీమియం చెల్లించే అవసరమైన రసీదు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుకర్, ఇన్సూరెన్స్ కోఆర్డినేటర్ షఫీ, స్థానిక నాయకులు కేశవ నాయక్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించిన దాత



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కాలువపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి చదువుతున్న 45 మంది విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి ఆధ్వర్యంలో కె.జి. నాగిరెడ్డి తన సొంత ఖర్చులతో, నిపుణులచే తయారుచేయబడిన మోడల్ పేపర్స్, స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ 100 రోజులు ఒక దీక్షగా భావించి మెటీరియల్ చదువుకొని, ఖచ్చితంగా 100 శాతం ఉత్తీర్ణత పొంది తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని కోరారు. అదే విధంగా బడుగు బలహీన వర్గాలు విద్యలో రాణించాలని ఉన్నత స్థాయికి చేరుకోవాలని మరియు సేవాభావం అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, మిత్రులు పాతిరెడ్డి నీలకంఠారెడ్డి, నాగరాజు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొని మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది.

## బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణ పరిధిలోని కనేకల్ క్లాస్ నుంచి గుంతకల్లు ప్రధాన రహదారి వరకు జరుగుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి పయ్యావుల మాట్లాడుతూ ఉరవకొండ పట్టణ పరిధిలో కనేకల్లు క్రాస్ నుంచి గుంతకల్లు ప్రధాన రోడ్డు వరకు జరుగుతున్న బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కనేకల్లు క్రాస్ నుంచి గుంతకల్లు రోడ్డు వరకు 3 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు పనులను చేపడుతుండగా, ఇప్పటికే సగానికి పైగా పనులు పూర్తి కావడం జరిగిందని సంబంధిత అధికారులు మంత్రికి వివరించారు. ఇప్పటికే కనేకల్లో క్రాస్ నుంచి 900 మీటర్ల మెటల్ రోడ్డు పనులు పూర్తి కాగా, మరో 400 మీటర్ల మేర రోడ్డు ముందుకు వెళ్లేందుకు సర్వే చేపట్టాల్సి ఉందని తెలిపారు. మంత్రి కేశవ్ సర్వే వెంటనే 1, 2రోజుల్లో పూర్తి చేయాలని, రోడ్డు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఏ ఈ నాగభూషణం, సూపర్వైజర్ సుంకన్న, డిప్యూటీ ఎంపీడీవో గౌస్ సాహెబ్, సీఐ మహానంది, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ స్థాపనకు భూమి పూజ



ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : భారత దేశ మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న అటల్ బిహారీ వాజ్పేయి స్ఫూర్తిదాయక నాయకత్వాన్ని స్మరించుకుంటూ, ఆయన విగ్రహ స్థాపనకు మంత్రి సత్య కుమార్ ఆదేశాలమేరకు భూమి పూజ కార్యక్రమం మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మవరం ప్రజలు గౌరవంగా స్మరించుకునేలా, ఈ నెల 11వ తేదీన కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వారు తెలిపారు. అటల్ బిహారీ వాజ్పేయి దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్యం బలపరచడానికి చూపిన అసాధారణ సేవలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ విగ్రహ స్థాపన చేపడుతున్నామని బీజేపీ నేతలు పేర్కొన్నారు. ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా, ప్రజలు ఆదర్శంగా చూసే నేతల స్మారక నిర్మాణాలకు ఎల్లప్పుడూ సాయపడుతున్నా మని కూడా తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాస్తారోకో



బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : రాష్ట్ర నాయకుడు సిఐటియు అనంతపురం కార్యదర్శి నాగమణి, సిఐటియు బొమ్మనహాళ్ కమిటీ కార్యదర్శి ఓబులేసు వారి ఆధ్వర్యంలో వెన్షన్ ఫెర్రర్ జూనియర్ కళాశాల ప్రభుత్వం విద్యార్థులు బస్సులు కావాలి అని కనేకల్ బళ్లారి ప్రధాన రహదారిపై మంగళవారం సాయంత్రం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జందార్ కమల్ బాషా పోలీస్ బృందం డిపో రాయదుర్గం కళ్యాణదుర్గం మేనేజర్లతో మాట్లాడి బస్సు వదులుతామని హామీ ఇచ్చిన తర్వాత నిరసన విరమింప చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థి సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చాయి.

## వైసిపి నేత వేణురెడ్డిని ఘనంగా సత్కరించిన వైసీపీ ఎస్సీ ఎస్టీ సెల్ నాయకులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలవ పూలమాలతో ఘనంగా సత్కరించిన వైసీపీ ఎస్సీ, ఎస్టీ సెల్, యువజన విభాగం నాయకులు. అనంతరం జై జగన్ వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఎస్సీ, ఎస్టీ యువజన విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 40 వార్డులలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలి.

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు




ధర్మవరం రూరల్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలో ఎన్ జీ ఓ హోమ్ నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు మాట్లాడుతూ పట్టణంలో 40 వార్డులో ఉన్న సమస్యలను అధికారులకు తెలియజేసే విధంగా ప్రతి వార్డు వెళ్లి ప్రజల సమస్యలు, వీధిలైట్లు కానీ, డ్రైనేజీ సమస్యలు గానీ, రోడ్ల సమస్యలు గానీ , మరి ముఖ్యంగా చేనేత కార్మికుల సమస్యలు గురించి కార్మికుల ఆత్మహత్యల గురించి , నేతన్న భరోసా వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని వారి సమస్యలు తీర్చే విదంగా ప్రజల కోసం నిరంతరం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, వెంకటనారాయణ, వెంకటస్వామి, ఆదినారాయణ, శ్రీనివాసులు, తాజుద్దీన్ మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల సేకరణ బుక్స్ 18వ వార్డ్ కమిటీల జాబితాను వైసిపి కార్యాలయంలో అందజేసిన

### వైసిపి వార్డు ఇన్చార్జ్ మనోజ్ మింటు




హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి 18వ వార్డు కు సంబంధించి కోటి సంతకాల పుస్తకాలు మరియు వార్డు కమిటీ సభ్యుల జాబితాను 18వ వార్డు ఇన్చార్జ్ మరియు నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షులు మనోజ్ యూత్ ఐకాన్ మింటు అందించారు. ఈ సందర్భంగా వైసీపీ నేత వేణు రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని 18వ వార్డుకు సంబంధించి కోటి సంతకాలు పుస్తకాలు వార్డు కమిటీల జాబితాను అందించినందుకు మనోజ్ (మింటు) కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే వార్డు గ్రామాల కమిటీల జాబితా, కోటి సంతకాల పుస్తకాలు ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ కార్యాలయానికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ఇన్చార్జ్ ఎరుకల శంకరయ్య, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు జంగం చందు, స్థానిక వార్డు నాయకులు శివ, సుహేల్, సల్లు, మారుతి ప్రసాద్, మహేష్, అభిషేక్, లోకి, అమర్, సౌరబ్, బెన్నీ, తదితర ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీయు ఏపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోబ్రే నాయక్ నియామకం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మునిసిపాలిటీ పరిధిలో గల ఈసీ బాయ్స్ మునిసిపల్ పాఠశాలలో పిఎస్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న ఎం గోబ్రే నాయక్ (గోపాల్) ను ఎస్ టి యు ఏపీ శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యాయ సంఘంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గా సంఘం సభ్యులు నియమించారు. ఈ సందర్భంగా గో బ్రే నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపట్ల నిరంతరం శక్తి వంచన లేకుండా పోరాడుతానని తెలిపారు. తన నియామకం పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసినట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గోబ్రే నాయక్ (గోపాల్) పేర్కొన్నారు.

## తొండపాడులో టెంకాయల వేలం

గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన శ్రీ బొలికొండ రంగనాథ స్వామి ఆలయ ఆవరణలో ఈ నెల 4వ తేదీ టెంకాయల బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెంకాయల వేలం 4వ తేది ఫిబ్రవరి 2026 నుండి 2027 పుష్య మాసం నేల ఆఖరి వరకు టెంకాయల విక్రయాలు చేసుకునేందుకు ఈ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనేవారు దేవాదాయ శాఖ నిబంధన వరకు రూ.50వేలు డిపాజిట్ చేయవలసి ఉంటుందని వారు తెలిపారు. వేలం ముగిసిన తర్వాత వేలం దక్కని వారికి డిపాజిట్ ను తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు. వేలం తగ్గించుకున్న వారు పాట మొత్తంలో 50% నగదును చెల్లించాలన్నారు. అంతేకాకుండా అధికారులు నిర్దేశించిన ప్రాంతం లోనే టెంకాయలను విక్రయాలు చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారి వేలం పాటను రద్దు చేస్తామని అధికారులు హెచ్చరించారు.

## కానిస్టేబుల్ కుటుంబానికి సహచరుల అండ!!

### మృతుడి భార్యకు ఎస్పీ చేతుల మీదుగా రూ. 4,31,200 అందజేత!!



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఇటీవల మృతి చెందిన అనంతపురం ట్రాఫిక్ కానిస్టేబుల్ కుటుంబానికి సహచర బ్యాచిమేట్లు మానవీయతతో ముందుకొచ్చి ఆర్థిక చేయూత అందించారు. 2011 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు కలిసికట్టుగా సేకరించిన రూ. 4,31,200/- మొత్తాన్ని జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఈరోజు మృతుడి భార్య మంజుగారికి అందజేశారు. అనంతపురం ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సతీష్ కుమార్ అనారోగ్యంతో ఇటీవల మరణించడం పోలీసు వర్గాల్లో బాధను మిగిల్చింది. సహచరుడి కుటుంబానికి అండగా నిలవాలనే భావనతో 2011 బ్యాచిమేట్లు కలిసి నిధులు సేకరించారు. అందులో భాగంగా రూ. 4,31,200/- సొమ్మును సేకరించి, అధికారికంగా ఎస్పీ కార్యాలయంలో మంజుగారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ,"సహచరుడి కుటుంబానికి ఇలాంటి కష్టకాలంలో అండగా నిలవడం పోలీసు సిబ్బంది మధ్య ఉన్న ఐక్యతకు నిదర్శనం. 2011 బ్యాచ్ కానిస్టేబుళ్ల నిర్ణయం ప్రశంసనీయం. పోలీసులు కేవలం చట్టరక్షకులే కాదు, ఒకరికి ఒకరు అండగా నిలిచే కుటుంబం కూడా" అని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, అలాగే 2011 బ్యాచిమేట్లు పలువురు పాల్గొన్నారు. మృతుడి కుటుంబం అందరూ ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటి నిర్మాణం దరఖాస్తు గడువు పొడిగింపు

### - మండల అధ్యక్షులు వన్నారెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : ఇల్లు నిర్మాణం కొరకు దరఖాస్తు తేదీ నవంబర్ 30తో పూర్తి కావడంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇల్లు నిర్మాణం దరఖాస్తు గడువు పొడిగించినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యర్రగుంట వన్నా రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా చదరపు మండల అధ్యక్షులు ఉన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద కొత్త ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ముగిసిన గడువును రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు డిసెంబర్ 14వ తేదీ వరకు పొడిగించాలని తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ఇళ్లు లేని ప్రతి ఒక్కరూ సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. ప్రభుత్వము పునరాలోచనం చేసి గడువు పొడిగించడంతో ఎంతోమంది లబ్ధిదారులకు మేలు జరిగిందని ఆయన అన్నారు.

## అఖిల భారత మహాసభల పోస్టర్లు విడుదల

యాడికి, మేజర్ న్యూస్ : యాడికి మండలంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వరకు జరిగే సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు మరియు సిఐటియు నాయకులు కలిసి పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంలో సిఐటియు నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు ఉమా గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై దాడి చేసే విధానాలు అవలంబిస్తున్నాయని, లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం నెలకు రూ.26,000లుగా నిర్ణయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంగన్వాడీ, ఆశా వర్కర్లపై తీవ్ర పని భారం పెట్టి, సరైన వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆయన తెలిపారు. కొత్త ప్రభుత్వాలు వచ్చిన తరువాత అంగన్వాడీ, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు పెరిగాయని, అదనంగా అధికారుల వేధింపులు



తీవ్రతరమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అంగన్వాడీ, ఆశా వర్కర్లపై రాజకీయ వేధింపులు ఆపాలి, లేబర్ కోడ్స్ రద్దు చేయాలి, సమాన పనికి సమాన వేతనం రూ.26,000లు ఇవ్వాలి, వర్కర్లకు నాణ్యమైన మొబైల్ ఫోన్లు అందించాలి, అధిక యాప్ సర్వేలను తగ్గించాలని పేర్కొంటూ, ఈ డిమాండ్ల సాధన కోసం రాబోయే రోజుల్లో సిఐటియు భారీ స్థాయి ఉద్యమాలు మరియు పోరాటాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహాలక్ష్మి, బషీర్ అహ్మద్, మాయకుంట్ల మోహన్, పెద్దన్న, శ్రీనివాసులు, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బ్రహ్మసముద్రం రజక పరిశీలకులుగా పరమేశ్వర్ నియామకం

కణేకల్, మేజర్ న్యూస్ : కణేకల్ మండలం అబ్బర్వర్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేష్ సమావేశంలో మండలం నాయకులు రాయదుర్గం నియోజకవర్గం కణేకల్ మండలం ఎర్రగుంట గ్రామం మరియు బ్రహ్మసముద్రం పరిశీలకులుగా సెంట్రల్ ఆఫీస్ నుండి రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ ని నియమించారు. పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం కణేకల్ మండలం యర్రగుంట గ్రామం మరియు బ్రహ్మసముద్రం గ్రామాలలో బూత్ కన్వీనర్లను కో-కన్వీనర్ లను ఎస్ఎస్ఎస్ మెంబర్లను, గ్రామ కమిటీ అధ్యక్షులను మరియు క్లస్టర్ మరియు మండల కన్వీనర్లను సమావేశం ఏర్పాటు చేసి, రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తీసుకున్నటువంటి చర్యలకు ప్రతి ఒక్కరు మద్దతించాలని తెలిపారు. బూతులు వారిగా పటిష్టం చేసుకుని, అందరూ కలిసికట్టుగా పనిచేసి, రాబోవు జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గెలుపుకై కృషి చేయవలసినదిగా తెలియజేశారు. బూతు స్థాయిలో మరియు గ్రామ స్థాయిలలో ఉన్న సమస్యలను



పరిష్కరించడానికి, ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకుని వెళ్లి నా వంతు బాధ్యతగా మీ సమస్యలను పరిష్కరిస్తాను అని అబ్బర్వర్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ కణేకల్ మండలం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కనేకల్ మండలం అధ్యక్షులు వన్నారెడ్డి మాజీ మండలం కన్వీనర్ లాలెప్ప క్లస్టర్ ఇంచార్జ్ మరియు ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఆనందరాజులు కో-క్లస్టర్ మారుతీ రామప్ప, రఘు, రామాంజినేయులు, సుంకన్న, జగన్నాథ్, రంగనాథ్, గిరి మల్లయ్య చౌదరి, పార్వతి, సువర్ణమ్మ చెరువు సంఘం సాగునీటి అధ్యక్షులు బిటి రమేష్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న పొలం రహదారి పరిష్కారం

బొమ్మనహాళ్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం దర్గా హొన్నూర్ గ్రామ పంచాయతీ నందు చాలా సంవత్సరాలుగా పొలాలకు వెళ్లే రైతులకు మరియు మొహరం పండుగ రోజు దేవుని ఊరేగింపుగా వెళ్ళుటకు దారి లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామ ప్రజల విన్నపం మేరకు తహసీల్దార్ మునివేలు, ఎస్ఐ నబిరసూల్, విలేజ్ కానిస్టేబుల్ రవికుమార్, సచివాలయం సిబ్బంది వీఆర్వో రామన్న , సమక్షమున గ్రామ ప్రజలకు గ్రామ కంఠం నందు దారిని చూపించడమైనది. ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా దారి చూపించినందుకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ వై కేశప్ప, మాజీ ఎంపిటిసి ఆనంద్,కుమ్మరి వన్నూరప్ప, గ్రామ కమిటి మెంబర్ నాగరాజు, డీలర్ ముక్కన్న, రామాంజనేయులు, మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, సినిమా రమేష్, పూజారి వన్నూర్ స్వామి, మొండి చెన్నప్ప, మోకా రాకేష్, భీమ్ రెడ్డి, చెట్ల వన్నప్ప గ్రామ యూత్ కార్యకర్తలు, నాయకులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ఘనంగా వారం పూజ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రేకులకుంట లో ప్రతిష్ఠించిన పెద్దమ్మ తల్లికి ఘనంగా వారం పూజ నిర్వహించారు. పెద్దమ్మ తల్లి మూల విరాట్ను ప్రతిష్ఠించిన తర్వాత ప్రతి మంగళవారం వారం పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా మొదటివారం పెద్దమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో వారం పూజను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో మెరుగుదలే లక్ష్యం



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మెటీరియల్ను పంపిణీ చేస్తున్నటువంటి యుటిఎఫ్ సంఘం తరపున మంచి నాణ్యవంతమైన మెటీరియల్ను అందిస్తుందని బొమ్మనహాల్ మండల్ ఎంఈఓ మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం బొమ్మనహాళ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ యుటిఎఫ్ తయారుచేసిన పదవ తరగతి టెస్ట్ పేపర్ల ను రిలీజ్ చేశారు. టెస్ట్ పేపర్లు విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉన్నాయని వీటిని చదివి విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. విద్యార్థులు పదవ తరగతిలో అత్యున్నత మార్కులతో పాసై జీవితంలో తొలి అడుగును ఉన్నతంగా వేయాలని పదవ తరగతిలో వచ్చిన మార్కులు ఆధారంగానే భవిష్యత్తులో విద్యార్థులు ఏ దారిని ఎంచుకో వాలని నిర్ణయం తీసుకోవడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశానికి గుంతకల్లు ప్రధానోపాధ్యాయురాలు, బొమ్మనహాళ్ మండల్ యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు ఎం నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి ఎం ఆంజనేయులు, డిస్ట్రిక్ మెంబర్ మల్లికార్జున, రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టి కమిషన్ సభ్యుడు వెంకటప్పకు సన్మానం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్పను మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో శాలువా కప్పి.. పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వెంకటప్పను కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు యల్లన్న,ఓబుళపతి, నగేష్, మల్లికార్జున నాయక్, వీరాంజి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## హిరేహాళ్ పోలీస్ స్టేషన్ ను పరిశీలించిన అనంతపురం ఏ ఆర్ డి.ఎస్.పి నీలకంఠేశ్వర్ రెడ్డి

**డి. హిరేహాళ్ మేజర్ న్యూస్:** జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండల పోలీస్ స్టేషన్ ను, పోలీస్ క్వార్టర్స్ ను పరిశీలించిన ఏఆర్ డి.ఎస్.పి నీలకంఠేశ్వర్ రెడ్డి.. స్థానిక పోలీస్ స్టేషన్ దాదాపుగా 90% మేర జాతీయ రహదారులలో వెళ్లిన నేపథ్యంలో మంగళవారం డి.ఎస్.పి ఆకస్మికంగా పరిశీలించి, వివరాలను సేకరించినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.. ఈ నివేదికను ఉన్నత అధికారులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.. హెడ్ కానిస్టేబుల్ కే. శ్రీనివాసులు, ధనుంజయుడు, గంగన్న, పోలీసులు రామాంజనేయులు, నాగరాజు, రంగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**అగళి మేజర్ న్యూస్:** మండలంలోని అగళి శ్రీ సీతారామాంజనేయ స్వామి కళ్యాణమండపం మరియు చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి అభిషేకము ప్రత్యేక పూల అలంకరణతో హనుమద్వ్రతాన్ని హనుమాన్ చాలీసా ను కేజీ గుప్తా కళాశాల విద్యార్థులు జపించారు. సీతారామాంజనేయ స్వామి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కేవి వెంకటేష్ కుమార్ అధ్యక్షతలో హనుమాన్ జయంతి కార్యక్రమము ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కేవి వెంకటేష్ కుమార్,ఉపాధ్యక్షులు బీటీ కృష్ణప్ప, గుప్తా కళాశాల అధ్యక్షులు బి గోవిందప్ప, సెక్రెటరీ శ్రీనివాస్ మూర్తి,కోఆర్డినేటర్ శివప్ప జాయింట్ సెక్రెటరీ రవికుమార్ ట్రస్టీలో రంగనాథప్ప మరియు బెంగళూరు నుంచి వచ్చిన అతిథులు నాగభూషణ్ తేజస్ మొదలైన వారు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సోమశేఖర్



**కుందుర్పి(మేజర్ న్యూస్):** మండలపరిధిలోని గురువేపల్లి కి చెందిన నాగేష్ అనారోగ్యంతో జిల్లా కేంద్రంలోని సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రతినెల ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పింఛన్ పంపిణీలో భాగంగా వెల్ఫేర్ అసిస్టెంట్ సోమశేఖర్ నగేష్ పరిస్థితి తెలుసుకొని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ పూర్తి చేసుకున్న నగేష్ కు అక్కడే పింఛన్ అధించి సోమశేఖర్ మానవత్వం చాటుకున్నారు. ఆయనతో పాటు స్థానిక టీడీపీ నాయకులు బొజ్జప్ప,శివలింగ, మల్లికార్జున లు పాల్గొన్నారు.

## వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో మినహాయింపులు ఇవ్వండి..

### డీఈఓ కు ఏ పి టి ఎఫ్ వినతి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో రెండవ శనివారం, ఆదివారం మినహాయించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు ను కలిసి ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, రాష్ట్ర కార్యదర్శి నరసింహులు వినతిపత్రం సమర్పించారు. బోధనేతర కార్యక్రమాలు ఉపాధ్యాయులకు మోయరాని భారంగా తయారయ్యాయని, దీని ద్వారా బోధన సమయం హరించకపోతోందన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, నాయకులు లక్ష్మీనారాయణ, రామలింగ, శివారెడ్డి, నాగరాజు, తిప్పే స్వామి, శ్రీనివాసులు, ఓబన్న, రామ్మూర్తి, హనుమంతు, సుహేల్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అసిస్టెంట్ డిపో క్లర్క్ లను షఫ్లింగ్ చేయాలి

### డీఎం కు విన్నవించిన ఎన్ఎంయూ ఏ నాయకులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** స్థానిక ఆర్టీసీ డిపోలోని ఏడీసీలను (అసిస్టెంట్ డిపో క్లర్క్) లను ఏళ్లతరబడి షఫ్లింగ్ చేయకపోవడం వల్ల చార్ట్ దగ్గర అవినీతి, అక్రమాలు, పక్షపాత వైఖరి అవలంభిస్తున్నారని, కావున వెంటనే ఏడీసీలను షఫ్లింగ్ చేయాలంటూ ఎన్ఎంయూఏ డిపో కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు మంగళవారం డిపో మేనేజర్ శ్రీనివాస్ రావుకు మెమోరాండం అందజేశారు. ఏడీసీలు, కంట్రోలర్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో ఎన్ఎంయూ ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీంతో ఉద్యోగుల్లో అభద్రతాభావం ఏర్పడుతోందన్నారు. కావున వెంటనే ఏడీసీలను షఫ్లింగ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. మెమోరాండం ఇచ్చిన వారిలో ఎన్ఎంయూఏ డిపో ప్రెసిడెంట్ రామాంజినేయులు, కార్యదర్శి హెచ్ టీ స్వామి, గ్యారేజ్ సెక్రెటరీ రాఘవ, సీసీఎస్ డెలిగేట్ నాగరాజు, రీజనల్ నాయకులు రవికుమార్ నాయక్, సిద్దేష్, మాలిక్ భాష, ఈ . రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే చర్యలు తప్పవు



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో ఎవరైనా పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని ఒకటవ పట్టణ సీఐ మనోహర్ హెచ్చరించారు. ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు గంజాయి, ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని తెలిపారు. అందులో భాగంగానే సిబ్బందితో కలిసి అందిన పక్కా సమాచారంపై రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే హాస్పిటల్ వెనుక భాగంలో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. సదరు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు గంజాయి నిల్వ ఉంచి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారాన్ని ఆధారంగా చేసుకొని చేసిన దాడులలో మొత్తం 2.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకోబడిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎక్కడైన ఇలాంటి అసాంఘిక మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే వెంటనే సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడునని అన్నారు. ప్రజలు ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి అనారోగ్యపాలు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొండయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న చాకలి తిప్పక్క కు పింఛన్ అందిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవీణ్, ముత్తయ్య



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్:** రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మరియు గుమ్మఘట్ట మండల కన్వీనర్ కాలువ సన్నన్న ఆదేశాల మేరకు గుమ్మగట్ట మండలం గొల్లపల్లి పంచాయితీ, గొల్లపల్లి గ్రామంలో నివాసముంటున్న చాకలి తిప్పక్క ప్రతి నెల పింఛను అందుకునేది.కానీ అనారోగ్యం కారణంగా అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అవడం జరిగింది.ఆమెకు ఈ నెల పింఛను అందించేందుకు గ్రామ నాయకుడు ఐన ముత్తయ్య మరియు గ్రామ సచివాలయ అధికారి వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రవీణ్ తో అనంతపురంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడే అందించారు.ఈ చర్యతో బాధిత మహిళకు ఆర్థిక సహాయం అందిందని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంవల్ల అధిక దిగుబడి, అధిక ఆదాయం



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్:** గుమ్మగట్ట మండలం 75వీరాపురం గ్రామం నందు సిటీ, డిపిఎం ఆదేశాల మేరకు అప్స్ సిబ్బంది వెళ్లి రైతు నారాయణ నాయక్ పొలంలో పిండి(ప్రధాన పంటలు ఐదు బయోడైవరిసిటీ పంటలు ఇరవై )వేయిస్తున్న సందర్భ కార్యక్రమం క్రమంలో భాగంగా డిపిఎం లక్ష్మనాయక్ రైతులను ఉద్దేశించి. పాండ్స్ పంటలు మీ పొలాల్లో వేసుకోవడం వల్ల నేల సామర్థ్యం పెరుగు తుంది (న్యూట్రియంట్స్ పెరుగుతుంది), దిగుబడి పెరుగుతుంది ఆదాయం వస్తుంది అని రైతులకు వివరించారు అదేవిధంగా నెల్లలు కోతకు గురి అయి సారవంతమైన మట్టి కొట్టుకొని పోకుండా అడ్డుగా రాళ్ల కట్టుకోవడంవల్ల వర్షానికి మట్టి కొట్టుకొని పోదు అని రైతులకు వివరించారు ఈ కార్యక్రమానికి హాజరైన వారు. భీమన్న యమ్ టీ, సత్యనారాయణ, యల్ వన్, ప్రభు,శివప్రసాద్ యన్ యఫ్ ఐ లు,బాలుఎల్2,సెంకర్ ఎల్3, మరియూ రైతులు పాల్గొన్నారు.

## రీసర్వే పనుల్లో పారదర్శకత

### బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామంలో రీసర్వే పనులను సమీక్షించిన కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం లోని పాముదుర్తి గ్రామంలో కొనసాగుతున్న రీసర్వే పనులు మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ప్రత్యక్షంగా సందర్శించి సమీక్షించారు. గ్రామంలో జరుగుతున్న సర్వే ప్రక్రియ, రైతుల స్పందన, అధికారుల సమన్వయం తదితర అంశాలను ఆయన సమగ్రంగా పరిశీ లించారు. పర్యటనలో కలెక్టర్ గారు గ్రామ రైతులతో మాట్లాడారు.సర్వే నోటీసులు సక్రమంగా అందుతున్నాయా…నోటీసుల్లో పేర్కొన్న తేదీ.. సమయానికి ఫీల్డ్ సర్వే జరుగుతు న్నదా? సర్వే సమయంలో భూ యజమానులు హాజరై సహకరిస్తున్నారా? అనే విషయాలను వివరంగా తెలుసు కున్నారు.గ్రామంలో భూమి ఉన్నా, బయట ప్రాంతాల్లో నివసించే భూయజ మానులకు కూడా రీసర్వే సమాచారం నేరుగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారు స్థానిక రెవెన్యూ, సర్వే సిబ్బందికి ఆదేశిం చారు. గ్రామ రైతులు కూడా తమ పరిచయ భూయజమానులకు ముందుగానే సమా చారం ఇవ్వాలని సూచించారు.గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ తనిఖీ కలెక్టర్ స్వయంగా లి డిజిటల్ రోవర్ ద్వారా జియో...కోఆర్డినేట్ల గుర్తింపులి బౌండరీ పరిశీలనలి భూసరిహద్దుల ఫీల్డ్ వెరిఫికేషన్ వంటి కీలక దశలను తనిఖీ చేశారు. భూమి రికార్డుల్లో ఏదైనా వ్యత్యాసం కనిపించినా, రైతుల నుంచి అభ్యంతరాలు వచ్చినా వెంటనే పరిష్కరించాలన్నారు.లిజాయింట్ ఎల్పిఎం లను ఎట్టి పరిస్థితు ల్లోనూ రూపొందిం చవద్దులి ప్రతి రైతుకూ ప్రత్యేక ల్యాండ్ పార్సిల్ మ్యాప్ రూపొందించాలి,చిన్న సమస్యలు ఉన్నా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి పరిష్కరించాలి.జాయింట్ ఎల్పిఎం లను తయారు చేయకూడదులి సర్వే సిబ్బంది ఏ తప్పు లేకుండా శ్రద్ధగా, ఖచ్చితత్వంతో పనిచేయాలి.. అని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. రీసర్వే ప్రయోజనాలు %–%భవిష్యత్తు వివాదాలకు తెరదింపు రీసర్వే పూర్తయ్యాక గ్రామంలోని అన్ని భూముల రికార్డులు మరింత ఖచ్చితంగా,స్పష్టంగా,ఆధునిక సాంకేతికతతో తయారవుతాయని,దీంతో భవిష్యత్‌లో భూ వివాదాలు గణనీయంగా తగ్గి, రైతులకు ఖచ్చితమైన మ్యాపులు, రికార్డులు అందిం చడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, తాసిల్దార్ నరసింహులు, ఎంపీడీవో శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్మూలనకు ఎమ్మెల్యే చొరవ చూపాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యుల డిమాండ్



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో పారిశుద్ధ్యం నిర్మూలించేందుకు స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవ చూపాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున డిమాండ్ చేశారు. స్థానిక సమైక్యాంధ్ర భవనంలో మంగళవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ నినాదాలు రాయదుర్గం లో కేవలం నినాదాలుగా మాత్రమే మిగిలిపోతున్నాయన్నారు. రాయదుర్గం పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తూ పట్టణాన్ని స్వచ్ఛ రాయదుర్గంగా మార్చడానికి అవసరమైన పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడమే ఇందుకు నిదర్శనమని , కావున రోజు రోజుకు పట్టణంలో పెరుగుతున్నటువంటి పారిశుధ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైనటువంటి మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచేందుకు శాసనసభ్యులు చొరవ చూపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మధు , తిమ్మరాజు , ఓబులేష్ , తిప్పేస్వామి , ఆంజనేయులు , నగేష్ నాయక్ , రమేష్ , పి ఆంజనేయులు, నాగ రుద్ర తదితరులు పాల్గొన్నారు.

### కొత్త ఇళ్లు మంజూరు కోసం 14 వరకు

## దరఖాస్తు గడువు పొడగింపు

### డిఈ దేవరకొండ రామ్మూర్తి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలోని ప్రజలకు ముఖ్య సమాచారంతో గృహ నిర్మాణం ఆవాస్ం 2024 సర్వే ఈ నెల 14వరకు పొడిగించడం జరిగిందని శింగనమల నియోజకవర్గం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవరకొండ రామ్మూర్తి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పీఎం ఏవై 2.0 ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద గృహ నిర్మాణం కోసం అప్లై చేసినవాళ్లు, చేయని వాళ్ళు 14/12/2025 మీ సచివాలయంలో అప్లై చేసుకోలన్నారు అలాగే మీ పంచాయతీ సచివాలయం హౌసింగ్ ఇంజనీరింగ్ సిబ్బంది దగ్గర మీ గృహ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన మీ స్థలంలో జియో ట్యాగింగ్ చేపించుకొని ఇళ్లకు కూడా జియో ట్యాగింగ్ చేసుకోవాలన్నారు స్థలం లేని లబ్ధిదారులు కూడా ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా జియో ట్యాగింగ్ చేసుకోవాలి. అలాగే కుల, ఆదాయ,ఇన్కమ్, పొజిషన్ సర్టిఫికెట్,జాబ్ కార్డ్ తీసుకోని గృహ నిర్మాణ శాఖ మండల అధికారి సంప్రదింపులతో జియోట్యాగ్ చేసుకోవాలని డి. ఈ.రామ్మూర్తి కోరారు.

పారిశుద్ధ్య కార్మిక కుటుంబానికి ఆర్థిక సాయం

### పారిశుద్ధ్య కార్మికురాలి భర్త మృతికి

## రుద్రంపేట ఎంపీటీసీ నివాళులు

### అంత్యక్రియలకు 5000 ఆర్థిక సాయం

### ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ 5000/-నగదు ఆర్థిక సహాయము



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 02:** రుద్రంపేట పంచాయతీ పారిశుద్ధ్య కార్మికురాలు నారాయణమ్మ భర్త అకస్మాత్తుగా మరణించారు. విషయం తెలియగానే ఎంఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి స్థానిక వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి తక్షణ ఆర్థిక సహాయం అంత్యక్రియలకు వారి కుటుంబం వారికి ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ వారు ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా 5000/-రూపాయలు నగదు అందజేశారు. ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ వారి కుటుంబంనకు వైయస్సార్ సిపి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

### అరటి ధరలు కుప్పకూలడంతో

## ఆందోళనలో రైతులు



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల్లో అరటి తోటలను పరిశీలించిన ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న రైతుల దుస్థితిని వివరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 25 వేల ఎకరాలపై అరటి పంట సాగు జరుగుతుండగా, ఈసారి కిలోకు రూ.1%-%2 మాత్రమే ధర లభించడం రైతులకు భారీ నష్టాన్ని మిగిల్చిందని తెలిపారు. పెద్దన్న మాట్లాడుతూ, ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టినా పెట్టుబడులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వాలు గిట్టుబాటు ధరను చట్టబద్ధం చేయకపోవడం మరియు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం రైతు సంక్షోభానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. గత 18 నెలల్లో 120 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం తీవ్రమైన విషయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పంటల వారీగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎకరాకు రూ.1 లక్ష నష్టపరిహారం అందించాలని పెద్దన్న డిమాండ్ చేశారు. తాడిమర్రి మండల పరిధిలోని 62,740 ఎకరాల్లో 2,180 ఎకరాలు అరటి సాగుతో ఉన్నప్పటికీ, ఈ ఏడాది రైతులకు కనీస ఆదాయం కూడా రాకపోవడంతో తీవ్ర నిరాశ నెలకొన్నదని తెలిపారు. అనంతరం ఆయన సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4, 2026 వరకు విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభల గురించి మాట్లాడారు. కార్మిక%-%కర్షక ఐక్యతతోనే పెట్టుబడిదారీ విధానాన్ని ఎదుర్కొని కార్మిక రాజ్యం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, రైతు సంఘం మండల కార్యదర్శి పోతలయ్య, కో కన్వీనర్ భారతి, అంగన్వాడి సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపికైన విద్యార్థి షేక్ మహమ్మద్ తన్వీర్

### జాతీయ స్థాయి క్రికెట్ కు ఎంపిక పట్ల ప్రశంసలు కురిపిస్తున్న స్నేహితులు, కుటుంబ సభ్యులు.



**కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :-** పట్టణానికి చెందిన తండ్రి షేక్ దాదాపీర్... ఏ ఆర్ కానిస్టేబుల్.... కుమారుడు షేక్ మహమ్మద్ తన్వీర్ రాష్ట్ర స్థాయి లో రాణించి... జాతీయ స్థాయి క్రికెట్ ఎంపికయ్యాడు. దీంతో కళ్యాణదుర్గం పేరును జాతీయ స్థాయికి తీసుకెళ్లాడు తన్వీర్. పట్టణంలోని మారేంపల్లి కాలనీ కి చెందిన షేక్ దాదాపీర్ కుమారుడు షేక్ మహమ్మద్ తన్వీర్ క్రికెట్ లో ఎంతో ప్రతిభ గల కుర్రాడు.గమనించిన తండ్రి క్రికెట్ వైపు ప్రోటీషించారు. అయితే మెట్టు... మెట్టు ఎక్కి పాఠశాల స్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి ఇలా అన్ని స్థాయిల్లో ప్రతిభ కనబరిచి నేడు జాతీయ స్థాయికి ఎంపిక అయ్యాడు. నవంబర్ నెల 29'30 డిసెంబర్ నెల 1వతేదిన గుంటూరు లో జరిగిన ఎస్ జిఎఫ్ అండర్ 14వ రాష్ట్ర స్థాయి క్రికెట్ లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక జరిగింది. దీంతో తోటి విద్యార్థులు, స్నేహితులు, వారి కుటుంబ సభ్యులు ప్రశంస లు కురిపించారు. మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

**ఈ సందర్భంగా క్రికెటర్ షేక్ మహమ్మద్ తన్వీర్ మాట్లాడుతూ..** నన్ను మా నాన్న షేక్ దాదాపీర్ ఎంతో ప్రోత్సహిస్తే.... మా కోచ్ లు దాదాక్షలందర్, హరి లు నాకు చాలా మెలుకువలు నేర్పారని అన్నారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాల క్రికెట్ అకాడమీ లో నాకు శిక్షణ ఇచ్చారని వారిని నేను ఎప్పటికి మరువలేను అని అన్నారు. జాతీయ స్థాయి క్రికెట్ లో రాణించి నాపై మా నాన్న నమ్మకాన్ని, మా గురువులు ఇచ్చిన శిక్షణను వృధా కనివ్వకుండా బాధ్యత గా క్రికెట్ లో రాణిస్తా అని అన్నారు.

### సిపిఐ శత వార్షికోత్సవంను

## జయప్రదం చేయండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 11న శత వార్షికోత్సవాలను జిల్లా కేంద్రంలోని లలిత కళ పరిషత్ లో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామకృష్ణ పేర్కొన్నారు. శత వార్షికోత్సవాల విజయవంతం కోసం సిపిఐ జిల్లా సమితి పిలుపుమేరకు రాప్తాడు నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో మంగళవారం కళ్యాణ దుర్గం బైపాస్, బళ్లారి బైపాస్,ఆజాద్ నగర్ లో విరాళాలు సేకరణ చేపట్టారు. ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆర్భవించిన సిపిఐ భారత గడ్డపై వందేళ్ళు పూర్తి చేసుకుంటుందనీ, భారతదేశాన్ని సంపూర్ణ స్వాతంత్ర కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. స్వాతంత్రం అనంతరం దున్నే వాడికి భూమి, పేదలకు కూడు గూడు గుడ్డ కల్పించాలని, కార్మికుల కర్షకుల కోసం నేటి వరకు అలుపెరగని పోరాటాలను నిర్వహిస్తుందని కొనియాడారు. పేదలు సమస్యలు ఎక్కడ ఉంటే .. అక్కడ సిపిఐ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం. రమేష్, మండలాల కార్యదర్శులు జి.నరేష్, ఆ.ర్.రవీంద్ర, బండారు శివ, చలపతి, నియోజకవర్గ నాయకులు జి.శ్రీకాంత్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, శాఖ కార్యదర్శులు అక్కులన్న, రెడ్డప్ప, గోవిందు, నరసింహులు, ప్రసాదు, నారాయణస్వామి, రాజు, కుళ్లాయప్ప,వెంకటేష్, సుబ్బరాయుడు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనా సమితి ఏర్పాటు



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** స్వయంసేవక్ సంఘం నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శతాబ్ది ఉత్సవాల భాగంగా కళ్యాణదుర్గం తాలూకాలో 13 స్థలాలలో హిందూ సమాజాన్నంత కలుపుకొని హిందూ సమ్మేళనాన్ని నిర్మించడం జరుగుతుంది. అందులో భాగంగా తాలూకా పట్టణానికి హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వెంకటేశులు, తాలుక అధ్యక్షులుగా పూజారి రాజేష్ ఉపాధ్యక్షులుగా జి కృష్ణమూర్తి, బొమ్మజ్జి రమేష్, డిఎన్ మూర్తి, తిరుమల రావు, ప్రకాష్ (లింగారెడ్డి ), ప్రధాన కార్యదర్శి గా శివ ప్రకాష్, కార్యదర్శిలుగా తిమ్మరాజు, కపిల్, శివానంద, బసవరాజు, మహాలక్ష్మి, మున్సిపాలిటీ అధ్యక్షులుగా గొర్ల గోవిందరాజులు ఉపాధ్యక్షులుగా చలపతి రాఘవేంద్ర, పూజారి నరేష్, పాండురంగ, మటన్ చంద్రశేఖర్ కార్యదర్శులుగా రమేష్ గుండి గిరి, మల్లికార్జున బాబు, నూనె సాగర్, డాక్యుమెంట్ శీనా ఎన్నుకోబడ్డారు. కమిటీ ఏర్పాటు తర్వాత పెద్దలు మాట్లాడుతూ హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హిందూ సమాజం ఒక పండుగలాగా నిర్వహించి హిందువుల ఐక్యతను చేటాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 13న కళ్యాణ్ దుర్గం పట్టణంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ జాతీయ నాయకులు అలె శ్యామ్ జి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా నాయకులు నరహరి, నీలకంఠ, శ్రీకాంత్, వీరేంద్ర పాల్గొన్నారు.



## మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ఈ నెల 31నుండి జన వరి 4వ తేది వరకు విశాఖపట్నంలో జరగ నున్న సిఐటియు అఖిల భారత మహాస భలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సత్యసాయి జిల్లా గోపాలమిత్ర అసో సియేషన్ ఆధ్వర్యంలో పుట్టపర్తిలోని కార్మిక, కర్షక భవన్ లో మహా సభల పోస్టర్లను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భం గా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గతమూడు సంవత్సరాల నుండి చేపట్టిన పోరాటాలను ఈ మహాసభలో సమీ క్ష చేసుకొని భవిష్యత్తు లో కార్మికుల కోసం చేపట్టాల్సిన పోరా టాలకు ఈ మహాసభ వేదికన్నారు. ఈ మహసభల ముగింపు రోజు జరిగే ప్రదర్శనలో జిల్లాలోని గోపాలమిత్ర ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో గోపాలమిత్ర అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నిజావలి, కార్యదర్శి వైకుంఠ వాసులు, నాయకులు ఇస్మాయిల్, హరి ప్రసాద్, హనుమం తురాయప్ప సీఐటీ యూ జిల్లా కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వాలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**అగలి మేజర్ న్యూస్:** 2025-2026 విద్యా సంవత్సరానికి గాను 5 నెలల కాలపరిమితితో తాత్కాలిక ప్రాతిపదికన 12 స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు మరియు 4 ఎస్ జి టి టీచర్ పోస్టులకు మండలంలోని అర్హత కలిగిన నిరుద్యోగులు ఈనెల 5వ తేదీ లోపు అగళి ఎంఈఓ ఆఫీస్ లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని ఎంఈఓ కృష్ణమూర్తి రాజు తెలిపారు. వారి బయోడేటాలతో అర్హత ధ్రువీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 4 హిందీ పోస్టులు,ఒకటి గణితం, 2 పోస్టులు భౌతిక శాస్త్రం,2 పోస్టులు జీవ శాస్త్రం,2 పోస్టులు సాంఘిక శాస్త్రం,1 పోస్టు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, బీఎస్సీ బీఈడ్ చదివిన వారి కి నెలకు 12500వేలు జీతంతో , 4 పోస్టులు ఎస్ జి టి డీఎడ్ చదివిన వారికి నెలకు 10,000 ప్రకారం జీతం ఇవ్వనున్నట్లు ఎంఈఓ కృష్ణమూర్తి రాజు తెలిపారు. కావున ఆసక్తి కలిగిన అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు.

## సిపిఐ వంద వసంతాల వేడుకలకు తరలిరండి.



**కుందుర్పి(మేజర్ న్యూస్)** డిసెంబర్ 11వ తేదీ జిల్లా కేంద్రంలో జరిగే కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వేడుకకు తరలిరావాలని పలువురు సీనియర్ సీపీఐ కుటుంబసభ్యులకు కళ్యాణదుర్గం తాలూకా సిపిఐ కార్యదర్శి గోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం ఆహ్వాన పత్రికలు అందించారు.భారతకమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) ఏర్పాడి100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల11న జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్ లో పెద్దఎత్తున జరిగే సిపిఐపార్టీ100 సంవత్సరాల వేడుకలకు హాజరు కావాలని, మండలకేంద్రంలో ప్రముఖ కమ్యూనిస్ట్, మాజీ నాయకు నల్లప్పయ్య గారి నరసన్న,జేజమ్మ గారి గోపాలప్ప మరియు బసాపురంలోని నాగిరెడ్డి కుటుంబసభ్యులకు 100 వసంతల వేడుకల ఆహ్వాన పత్రికలు అందించి, వారిని ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, సహాయకార్యదర్శి నరసింహులు, కుందుర్పి మండల సహాయకార్యదర్శి రామదాసు, రఘువీరా,సీనియర్ నాయకులు బికె గోపాల్,నాగభూషణం, ఈరన్న,శెట్టూరుమండల కార్యదర్శి తిమ్మరాయుడు మహిళాసమాఖ్య నాయకురాలు కవిత నాయకులు పాల్గొన్నారు.

## పిటిఎం మీటింగ్ కు ఆహ్వాన పత్రికలు పంచిన ప్రభుత్వ ఉపాధ్యాయులు



**కుందుర్పి(మేజర్ న్యూస్)** ఈనెల ఐదున బుధవారం జరగబోయే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు హాజరుకావాలని సర్పంచ్, గ్రామపెద్దలను మరియు విద్యార్థుల తల్లిదండ్రులను అపిలేపల్లి హైస్కూల్ ఉపాధ్యాయ బృందం ఆహ్వానించారు. ఈనెల 5వ బుధవారం ఆంధ్రరాష్ట్రంలో ప్రభుత్వ,ఎయిడెడ్ విద్యాసంస్థల్లో మెగాపేరెంట్స్ టీచర్స్ 3.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే ఈ సమావేశానికి విద్యార్థులతల్లిదండ్రులు, గ్రామపెద్దలు కచ్చితంగా రావాలంటూ అపిలేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బీసీ తిమ్మప్ప ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్ పద్మక్క మారుతీలు ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులను ఆహ్వానించారు.

### విశాఖపట్నంలో జరిగే
## మహాసభలను జయప్రదం చేయండి



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్:** డిసెంబర్ 31 నుండి జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. మంగళవారం పుట్టపర్తి లోని సిఐటియు కార్మిక కర్షక భవనంలో మహాసభల పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గత మూడు సంవత్సరాల నుండి చేపట్టిన పోరాటాలను ఈ మహాసభలో సమీక్ష చేసుకొని భవిష్యత్తులో కార్మికుల కోసం చేపట్టాల్సిన పోరాటాలకు ఈ మహాసభ వేదిక అన్నారు. ఈ మహాసభల ముగింపు రోజు జరిగే ప్రదర్శనలో జిల్లాలోని గోపాలమిత్ర ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు నిజావలి, కార్యదర్శి వైకుంఠవాసులు, నాయకులు ఇస్మాయిల్, హరిప్రసాద్, హనుమంతురాయప్ప సీఐటీయూ జిల్లా కోశాధికారి నల్ల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి పైపల్లి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోవాలని డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్:** మొక్కజొన్న వరి పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి డి. హీరేహాళ్ మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం అందించి రేపు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం మల్లికార్జున మాట్లాడుతూ ఖరీఫ్ లో సాగుచేసిన పంటలకు ప్రైవేట్ వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి ధరలు తగ్గిస్తున్నారు దీంతో పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారు. ప్రభుత్వం రైతుల వద్ద పంట ఉన్నప్పుడు కొనుగోలు చేయకుండా ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలు పెట్టడం వల్ల రైతులకు ప్రయోజనం ఉండదు. రైతులకు గిట్టుబాటు ధర రావాలంటే వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన రైతులను ఆదుకోవాలి మొక్కజొన్న ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర 2400 రూపాయలు కానీ బయట ప్రైవేట్ వ్యాపారస్తులు 1800 రూపాయలకు మించి కొనడం లేదు పత్తికి మద్దతు ధర 8110 రూపాయలు ప్రైవేట్ వ్యాపారస్తులు 6000 నుండి 6500 కు మించి కొనడం లేదు వరి కోతలు ప్రారంభించారు అప్పులు చేసి రైతులు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేస్తే కనీసం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా రాకపోవడంతో పెట్టుబడి ఖర్చులు కూడా వచ్చే పరిస్థితి రాకుండా ఉన్నది అరటి సాగు చేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం మొక్కజొన్న వరి పత్తి కొనుగోలు కేంద్రాలు పెడతామని ప్రకటించిన కొనుగోలు ప్రారంభించకపోవడంతో వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో రైతులు పంటలు నిల్వ చేసుకోలేక ప్రైవేట్ వ్యాపారస్తులకు ప్రభుత్వం ప్రకటించిన మధ్యప్రియ కన్నా తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు కావున ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వెంటనే ప్రారంభించి రైతు సేవ కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభించి రైతులు ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డి. హీరేహాళ్ మండల కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సోమలాపురం పార్వతి శివ రాజు సురేష్ శివరాం పర్వప్ప రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ అదనపు ప్రధాన కార్యదర్శిగా భూసా ఆనంద్



**రొళ్ల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గొల్లహట్టి గ్రామంలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న భూసా ఆనంద్ కుమార్ ను ఎస్టియు ఏపీ జిల్లా కౌన్సిల్ అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.. ఈ సందర్భంగా కదిరి పట్టణంలో ఉన్న బాలికల ఉన్నత పాఠశాలలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు భూసా ఆనంద్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పట్ల డి ఏ, ఐ ఆర్ అదేవిధంగా పి ఆర్ సి, టి ఈ టి వంటి వివిధ సమస్యల పట్ల పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు.

### మహిళల ఆర్థిక అభివృద్ధి
## కూటమి ప్రభుత్వ లక్ష్యం

-విమానాలు నడిపే స్థాయికి వెళ్తున్నాం.. ఇంకా మోసపోతామా..
-స్వయం సహాయక సంఘాల సభ్యులతో ఎమ్మెల్యే పరిటాల సునీత
-రాప్తాడులో మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమం
-636 సంఘాలలోని 3820 మందికి రూ.32.48కోట్ల రుణాలు అందజేత



**రాప్తాడు మేజర్ న్యూస్:** ఆటోల దగ్గర నుంచి విమానాలు నడిపే వరకు మహిళలు ధైర్యంగా ముందుకు అడుగులు వేస్తున్నారని ఇలాంటి సమయంలో మనం మోసపోకూడదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో మన డబ్బులు - మన లెక్కలు సమావేశాన్ని నిర్వహించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు వివిధ పథకాల కింద వచ్చిన రుణాలకు సంబంధించి మెగా చెక్కును అందజేశారు. మండల వ్యాప్తంగా ఉన్న స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు, డీఆర్డీఏ అధికారులు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి జండర్ రిసోర్స్ సెంటర్ ని ప్రారంభించారు. మండలంలో ఉన్న 639 సంఘాలకు గాను 3858 సభ్యులకు 32కోట్ల 47లక్షల 50వేల రూపాయలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంలో భాగంగా జెండర్ కౌన్సిలింగ్ సెంటర్, మైక్రో ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ వంటి అంశాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఇంతమంది మహిళలు ఇలా బయటకు వచ్చి ఇంత పెద్ద కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే దానికి మొదట బీజం వేసింది ఆనాడు ఎన్టీఆర్, ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనన్నారు. ఒకప్పుడు మహిళా సంఘాలను చూసి చాలామంది నవ్వుకున్నారని... ఎగతాళి కూడా చేశారన్నారు. కానీ ఈరోజు వారే కుటుంబానికి ప్రధాన ఆధారంగా మారుతున్నారన్నారు. ఇంటి పట్టాల దగ్గర నుంచి ప్రభుత్వం నుంచి ఏ లబ్ధి జరిగినా... అది మహిళల పేరు మీదనే ఉంటుందన్నారు. దీనికి ప్రధానమైన కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు మొదటి రోజుతో పోల్చుకుంటే ఈరోజు వరకు ఎంతో ప్రగతి సాధించారన్నారు. అయితే వారికి ఇంత పరిజ్ఞానం ఉన్నా... చాలామంది ఇంకా మోసపోతూనే ఉన్నారన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు వచ్చిన రుణాలను క్రమం తప్పకుండా చెల్లిస్తుంటే కొందరు తమ స్వార్థానికి వాడుకుని మోసం చేస్తున్నారన్నారు. చెన్నేకొత్తపల్లి మండలంలో 36 లక్షలు, ఆకుతోటపల్లిలో 32 లక్షల రూపాయలు బ్యాంకులకు చెల్లించకుండా మోసం చేశారన్నారు. వీటిపై కేసులు పెట్టి విచారణ చేస్తే పురుగుల మందు తాగి చస్తామంటూ బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను మోసం చేసేవారు ఎవరు బాగుపడరని ఎమ్మెల్యే సునీత ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ యాప్ ద్వారా ఎవరు మోసపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నారన్నారు. దీనిపై స్వయం సహాయక సంఘాలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సభ్యులు ఎవరు మోసపోకుండా చూడాల్సిన బాధ్యత యానిమేటర్లు, గ్రూపు లీడర్ల మీద ఉందన్నారు. ప్రస్తుతం బ్యాంకులు అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా తీసుకున్న రుణాలు చెల్లించాలని సూచించారు. ఒకప్పుడు వేలల్లో తీసుకునే రుణాలు ఇప్పుడు కోట్ల రూపాయలకు చేరాయని... ఈ ఘనత మీకు మాత్రమే దక్కుతుందన్నారు. ఇంట్లో కుటుంబ సభ్యుల సహకారం లేకుండా మనం ఏది సాధించలేమన్నారు. మహిళలు మహారాణులు కావచ్చు కానీ.. భర్తల సహకారం కచ్చితంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటివి మహిళల కోసమే తీసుకొచ్చిందని ఎమ్మెల్యే సునీత గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ రాధా రాణి డిపిఎంబి రాజ్యలక్ష్మి డిపిఎం రవీంద్రబాబు ఏపీఎం సుబ్రహ్మణ్యం, భాస్కర్ నాయుడు, శివప్రసాద్, రవి ,సునీత, ఎంపీడీవో విజయలక్ష్మి, సీసీ శివారెడ్డి ,ఉమాదేవి, సరస్వతి తదితరసంఘాల నాయకురాలు సభ్యులు పాల్గొన్నారు .

# కొబ్బరి సాగు విస్తీర్ణ విస్తరణ పథకం కోసం దరఖాస్తు చేసుకోండి

### వక్క రైతుల సంఘం అధ్యక్షులు ఉగ్ర నరసింహ



**అమరాపురం మేజర్ న్యూస్ :** అమరాపురం మండల మరియు చుట్టుపక్కల కొబ్బరి మరియు వక్క రైతులకు భారత ప్రభుత్వం సహకారంతో కొబ్బరి సాగు విస్తీర్ణ విస్తరణ పథకం కోసం దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు స్థానిక గౌడనకుంట గ్రామానికి చెందిన వక్క రైతు సంఘం అధ్యక్షులు ఉగ్ర నరసింహ తెలిపారు. ఆయన మాట్లాడుతూ కొబ్బరి సాగు చేయడానికి ఈ పథకం కింద కొత్తగా కొబ్బరి మొలకలు నాటడానికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఆసక్తి గల రైతులు తమ పూర్తి వివరాలను అందించాలి. పథకం వివరాలు ఆర్థిక సహాయం క్రింద కొత్త విస్తీర్ణంలో కొబ్బరి మొలకలు నాటడానికి హెక్టారుకు రూ. 6,500 నుండి రూ. 15,000 వరకు ఆర్థిక సహాయం అందిస్తుంది. అర్హతలు కొత్తగా కొబ్బరి నాటడానికి కనీసం (0.10) హెక్టార్లు (1000 చదరపు మీటర్లు) లేదా 10 మొక్కలకు అర్హత ఉండాలి. లక్ష్యం కొబ్బరి సాగులో కొత్త ప్రాంతాన్ని ప్రోత్సహించడం మరియు రైతులను ఆదుకోవడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఒక కొబ్బరి చెట్టుకు 150 రూపాయలు మెయింటెనెన్స్ ఇస్తూ మూడు కొబ్బరి చెట్లకు మూడు సంవత్సరాలకు గాను 450 రూపాయలతో లబ్ది చేకూరుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# త్వరలో రాప్తాడులో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తాం

### -ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు మేజర్ న్యూస్ :** త్వరలో మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ ని ప్రారంభించి ఐదు రూపాయలకే భోజనం అందిస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అన్నా క్యాంటీన్ ను ఎమ్మెల్యే పరిటాల సునీత స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలకు కడుపునిండా ఐదు రూపాయలకే భోజనం కల్పించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటీన్లకు శ్రీకారం చుట్టారని దురదృష్టవశాత్తు 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల కడుపు కొట్టిందని జగన్మోహన్ రెడ్డికి దోచుకుని దాచుకోవడమే తప్ప రాష్ట్ర అభివృద్ధి పట్టలేదని 20 24 ఎన్నికల్లో ప్రజల్లో జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయకుండా ఉండాలని హితవు పలికారు . ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప సర్పంచ్ తిరుపాల్, సర్పంచులు సీనయ్య ,ఉజ్జినప్ప, నరేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కృష్ణ , సొసైటీ అధ్యక్షులు గోపాల్ , గుజ్జల నారాయణస్వామి , చిదకొండ బీరన్న డిష్ వెంకట్ రాముడు ,ప్రతాప్ , శివయ్య, ధనలక్ష్మి , స్వర్ణక్క తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ



**కూడేరు మేజర్ న్యూస్:-** ఉరవకొండని యోజకవర్గం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పిఎసి మెంబెర్ వై విశ్వేశ్వరరెడ్డి సూచనలు మేరకు కూడేరు మండలం జయపురం పరిధిలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం మెడికల్ కాలేజీ ప్రవేటికరణ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం కోటి సంతకాలు మరియు రచ్చ బండ కార్యక్రమం జరిగింది ముఖ్య అతిథిలుగా మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి ముద్దలాపురం సర్పంచ్ ధనుంజయ యూత్ కన్వీనర్ కేశన్న మరియు మాజీ మండల కన్వీనర్ కురుబ రామచంద్ర కమ్మూరు సర్పంచ్ రంగారెడ్డి హాజరు అయినారు నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ లు ప్రవేటి కరణ ప్రజా ఉద్యమం కోటి సంతకాలు గురించి మరియు పార్టీ బలోపేతం భవిష్యత్తు లో పార్టీ విధానాలు ప్రజలకు ఏవిదంగా వివరించాలి అనే విషయాలు రచ్చ బండ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. అందరి ఆమోదం తో జయపురం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరగింది.

# వైద్య సేవల మెరుగుదల, భవన నిర్మాణ పనుల ప్రగతిపై సమన్వయంతో పనిచేయాలి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదల, భవన నిర్మాణ పనుల ప్రగతిపై అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వైద్య సేవలు, ఆసుపత్రి భవన నిర్మాణ పురోగతి, శానిటేషన్ మెరుగుదలపై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను ప్రజల అంచనాలకు అనుగుణంగా మరింత మెరుగుపరచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో టెస్టులు, మందులు, అత్యవసర సేవలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ మరియు డిఎంహెచ్వో కి సూచించారు. వైద్య సిబ్బంది హాజరు, రోగుల సేవల్లో శ్రద్ధ పెట్టాలని, ఆసుపత్రుల లోపల, పరిసరాలలో మెరుగైన పారిశుధ్యం ఉండాలని చెప్పారు. ఆసుపత్రులలో జరుగుతున్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిలో వేగం పెంచాలని, నాణ్యతపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలన్నారు. ధర్మవరంలోని భవనం ప్రధాన నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో మిగతా పనులను షెడ్యూల్ ప్రకారం ముగించాలని సూచించారు. కొత్త ఆసుపత్రి భవనాల్లో ప్లాస్టరింగ్, పెయింటింగ్, ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పని వంటి అంశాలను సమయానికి పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు జారీ చేశారు. మడకశిర, కదిరి, తనకల్లూ, పెనుకొండ, నల్లమడ ఆసుపత్రి భవనాల్లో జరుగుతున్న పనులను ప్రాధాన్యంతో తీసుకుని మార్చి చివరి నాటికి పూర్తి చేసేలా కృషి చేయాలన్నారు. అలాగే, ప్రతి ఆసుపత్రి అవసరాలు, బడ్జెట్ ప్రతిపాదనలు, ఖాళీ ఉద్యోగాల వివరాలను సమగ్రంగా సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రాధాన్యత లక్ష్యమని, ఇందుకు అన్ని విభాగాలు బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా.మధుసూదన్, డిఎంహెచ్వో ఫైరోజా బేగం, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జిల్లా వ్యాది నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి





**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 02:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆదేశాల మేరకు జిల్లా వ్యాది నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి ఆధ్వర్యం లో జిల్లా వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం ఈనెల డిసెంబర్ 21, 22, 23, తేదీ దినములలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా 5, సంవత్సరం లోపల పిల్లలకి పల్స్ పోలియో వ్యాధి నిర్మూలన టీకాల కార్యక్రమం చేపట్టడమైనది, నేషనల్ ఇమ్యునైజేషన్ డే 2025 లొ భాగంగా మొదటిరోజు ఆరోగ్య సిబ్బంది కి కేటాయించిన పోలియో కేంద్రం నందు పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టాలని రెండో రోజు మరియు మూడో రోజులలో ఇంటింటికి వెళ్లి మొదటి రోజు పోలియో చుక్కలు పొందని పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని , జిల్లా వ్యాప్తంగా ఐదు సంవత్సరములు లోపు పిల్లలు అందరికీ పోలియో వ్యాక్సిన్ వేయాలని సూచించారు, జిల్లా వ్యాప్తంగా 2,83,430 మంది 0, నుంచి 5, సంవత్సరముల పిల్లలు వున్నారని వారు తెలిపారు. అందరికీ పోలియో వ్యాక్సిన్ వేసి 100 శాతం లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగినది, ఇందులో భాగంగా మంగళవారం జిల్లాలో పనిచేయుచున్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది, ఇందులో వైద్యాధికారులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది, ఈ కార్యక్రమములో జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలుపరిచి రాష్ట్రంలో మొదటి స్థానంలో రావాలని జిల్లా వ్యాది నిరోధక టీకాల శశిభూషణ్ రెడ్డి గారు ఆదేశించారు, ఈ కార్యక్రమంలో ఓబులు, డి ఎం ఓ, డాక్టర్ విష్ణుమూర్తి, ఎఫ్ డి పి, కిషోర్ కుమార్, డిపిఓ, డి ఎస్ వి రాజు, డిస్టిక్ వాక్సిన్ స్టోర్ మేనేజర్, జగన్నాథం ఎన్ హెచ్ ఎం, మరియు వైద్యాధికారులు అందరూ పాల్గొన్నారు.

# దళితుల అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపా నాయకులు

### -వైకాపా నాయకులకు లబ్ధి చేకూర్చేందుకు మరూరు పోరంబోకు స్థలం పై తప్పుడు వార్తలు

### - అసత్య వార్తలను ఖండించిన మరూరు దళిత తెదేపా నాయకులు



**రాప్తాడు మేజర్ న్యూస్ :** దళితుల అభివృద్ధి మరూరు వైకాపా నాయకులు అడ్డుకుంటున్నారని , వైకాపా నాయకులకు లబ్ధి చేకూర్చేందుకు మరూరు పోరంబోకు స్థలం పై తప్పుడు వార్తలు అని అసత్య వార్తలను ఖండిస్తున్నాము అని మరూరు దళిత తెదేపా నాయకులు గంజి నరేష్ , డీలర్ నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారూరు ఎస్సీ కాలనీలో పదిమంది దళితులకు సర్వే నంబర్ 1058 లో ఇంటి పట్టాలు ఇచ్చేందుకు రెవిన్యూ సిబ్బంది స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అయితే నిన్నటి రోజున వైకాపా అనుకూల పత్రికలో ఎస్సీ కాలనీకి సంబంధం లేని చోట ఫోటో తీసుకుని ఎస్సీ కాలనీలో కాలువ పోతుందని , ఎస్సీ కాలనీలో కొంతమంది నుంచి డబ్బును కూడా డిమాండ్ చేశారని అసత్య కథనాన్ని రాయడం జరిగిందని దీన్ని తాము ఖండిస్తున్నామని ఎస్సీ కాలనీలో ఇళ్ల స్థలాలు ఇస్తున్న వారిని ఎవరినైనా విచారించి కథనాన్ని రాయాలి కానీ మమ్మల్ని సంప్రదించకుండా ఎక్కడో ఫోటో తీసుకొని ఇలాంటి అసత్య వార్తలు చేయడం సరైన వారు పద్ధతి కాదని ఖండించారు . ఈ పోరంబోకు స్థలం పక్కన గ్రామ వైకాపా నాయకుడు భూమి ఉన్నదని అతని భూమి లోకి ఈ పోరంబోకు స్థలాన్ని కలుపుకోవాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు ఈ సమావేశంలో మధు ,రమేషు వెంకటేష్, కరుణాకర్ ,పవన్ కుమార్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడిసిఏ సెక్రటరీ యుగంధర్ రెడ్డి కి సన్మానం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏడిసిఏ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డిని మంగళవారం నగరంలోని ఆర్డిటి మైదానంలో ఏ ఎస్ వి సెంటర్ ప్లేయర్స్, పేరెంట్స్, కోచ్ లు ఆధ్వర్యంలో సన్మానం చేసి శభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులను జిల్లా స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కోచ్ లు ప్రవీణ్, మధు నాయక్,హినాయతుల్లా, పేరెంట్స్ తరపున వర్ల శంకర్, శ్రీనివాస్, గిరి, శేఖర్, రమేష్, నల్లప్ప, ముత్యాలు, కృష్ణ రెడ్డి, వీర, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి
# పర్యటన విజయవంతం చేయండి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ లో రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం ఆవరణంలో బుధవారం నిర్వహించనున్న రైతున్న మీకోసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సోషల్ మీడియా కోఆర్డినేటర్ కోట్ల మంజునాథరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అధి కారులు, నాయకులు కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని తెలిపారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతున్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అమలు చేసిన ప్రభు త్వ సంక్షేమ పథకాలను, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న కార్యక్రమాలను ఈ సమావేశం ద్వారా రైతులకు తెలియజేయనున్నారు.

## మెగా పేరెంట్స్ మీటింగ్ విజయవంతం చేయడానికి సంయుక్తంగా కృషి చేయండి
### ఎంపీడీవో, ఎంఈఓ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ లు అందరూ సంయుక్తంగా కృషి చేయాలని మంగళవారం మండల అభివృద్ధి అధికారి గంధం శ్రీనివాసులు, మండల విద్యాశాఖ అధికారి వేమ నారాయణ లు అన్ని పాఠశాలలను పరిశీలించి, సంబంధిత ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి, పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులను సమావేశానికి వచ్చే విధంగా కృషి చేసి ఎటువంటి లోటుపాట్లు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి మెగా పేరెంట్స్ డే కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే విధంగా కృషి చేయాలని నల్లమాడలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నల్లమాడ, బాలుర ఆశ్రమ గిరిజన పాఠశాల, తదితర పాఠశాలలను పరిశీలించడం జరిగిందని వారు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామికి అంబలం పూజ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** నియమ నిష్టలకు నెలవై.. కోట్లాది అయ్యప్ప మాలధారుల పూజలు అందుకొని అయ్యప్ప స్వామికి మంగళ వారం స్థానిక కనుమ ప్రభాకర్ కుటుంబీకులు అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా గురు స్వామి ఆధ్వర్యంలో అంబలం పూజ నిర్వహించారు. కేరళలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతి ఏటా సంక్రాంతి సమయాన నిర్వ హించే మొక్కల జ్యోతి దర్శనానికి కోట్లాది భక్తులు మాలదారులై నియమ నిష్టలతో 40 రోజులు గడుపుతారని, అనంతరం మకర జ్యోతిదర్శనంతో తమ దీక్ష విరమించడం జరుగుతుందని, ఈ 40 రోజులు అయ్యప్ప మాలదారులు నిత్య పూజలు నిర్వహిస్తారని, అందులో భాగంగా అయ్యప్ప మాలధారుల ఇంట ప్రత్యేక పూజలు భజనలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా అంబలం పూజ ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వాల్మీకి మహర్షి సంఘం అధ్యక్షులు కనుమ ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే తమ కుటుంబీకుల ఆధ్వర్యంలో అంబలం పూజ నిర్వహించి వందలాది అయ్యప్ప మాలధారులకు భిక్షా కార్యక్రమం, తీర్థప్రసాదాల వితరణ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ కుటుంబీకులు నాగవేణి, లిఖిత, యజ్ఞశ్రీ, గురుస్వా ములు బ్రహ్మచారి, మణికంఠ, అయ్యప్ప మాలధారులు ఉదయ్, శ్రావణ్, శ్రీను, చిన్న, ఆది, మీసేవ చంద్ర, నరేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా సర్పంచ్ పాపయ్య బిజెపిలో చేరిక

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కొండగట్టు పల్లి పంచాయతీ వైకాపా సర్పంచ్ పాపయ్య మంగళవారం మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. బిజెపి నాయకులు పాపయ్యకు పార్టీ కండువా వేసి సాధా రంగా ఆహ్వానించారు. గత 15 సంవత్సరాలుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు, ప్రజా సంక్షేమ పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిజెపిలో చేరినట్లు పాపయ్య తెలిపారు.



# ఉపాధ్యాయ పాత్ర లో శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్

### బోర్డుపై స్వయంగా ఆంగ్లం లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్ గ్రామర్, హిందీ భాషను విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేసిన కలెక్టర్



**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో మేజర్ న్యూస్ :** బుక్కపట్నం మండలం లోని ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్ ఉపాధ్యాయ పాత్రను పోషించారు.వివరాల్లోకి వెళితే...ప్రభుత్వం చేపట్టిన ప్రాథమిక సాక్షరత, సంఖ్యాజ్ఞానం కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక పాఠశాల యందు జరుగుతున్న పరీక్షను కలెక్టర్ పరిశీలించారు. పిల్లలు మొదటగా నేర్చుకోవాల్సిన చదవడం,వ్రాయడం, లెక్కలు వంటి మౌలిక నైపుణ్యాలు పెంచు కోవాలని సూచించారు. అలాగే పాముదుర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంద ర్శించి 10 వ తరగతి విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీషు, హిందీ, గణితం విషయాలలో ప్రశ్నలను అడిగారు. బోర్డుపై స్వయంగా ఆంగ్లం లో పార్ట్స్ ఆఫ్ స్పీచ్ గ్రామర్, హిందీ భాషను విద్యార్థులకు అర్థమయ్యేలా కలెక్టర్ బోధన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు పిల్లలు కూడా చక్కగా సమాధానాలు తెలియజేశారు. ఇంగ్లీష్, గణితంలో మెలకువలు తెలియజేశారు. మెగా పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా విద్యార్థులలో విలువల విద్యను పెంపొందించడానికి "విలువల విద్య"అనే పుస్తకం లో ని పద్యాలను విద్యార్థి బి. హారికతో చదివించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డీఈవో కృష్ణప్ప, ఎంపీడీవో శ్రీనివాసులు, తాసిల్దార్ నరసింహులు, ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మ, బుక్కపట్నం ఎంఈఓ లు 1,2 గోపాల్ నాయక్, మోహన్ బాబు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం

### రూ.15 లక్షల విలువ చేసే డ్రోన్ కెమెరాలు వితరణ చేసిన కొరియన్స్ అసోసియేషన్
### జిల్లా ఎస్పీ సతీష్ కు అందజేత



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సమాజంలో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసుల పాత్ర ఎంతో ఉందన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ సర్కిల్ ఆఫీసులో మంగళవారం డ్రోన్ కెమెరాలను కియా అనుబంధ సంస్థ కు చెందిన కొరియన్స్ అసోసియేషన్ జిల్లా ఎస్పీ కి అందించారు. కొరియన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జుంగ్ యంగ్, ఉపాధ్యక్షుడు జిన్ ఓయోంగ్ వారి మిత్రులు కలిసి ఈ డ్రోన్స్ అందించారు. ఈ సందర్భంగా జుంగ్ యంగ్ మాట్లాడుతూ మేము ఇక్కడకు వచ్చాక ఈ ప్రాంత ప్రజలు, పోలీసులు, అధికారులు మమ్మల్ని ఎంతో అభిమానించారని, మా సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మాకు ఎంతో గౌరవిస్తున్నారన్నారు. సమాజం కోసం 24 గంటలు పని చేస్తున్న పోలీసుల సేవలు మరవలేనివన్నారు. పెనుకొండ పోలీసు లకు మా వంతు సహాయంగా ఈ డ్రోన్లు అందించాం అన్నారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ సమాజ సేవలో పోలీసుల పాత్ర ఎంతో అమోఘమని, అయితే ఎంత కష్టపడి పని చేసిన సంఘ విద్రోహులు సమాజంలో ఏదో ఓ రూపంలో అలజడి సృష్టిస్తున్నారని,ప్రజలకు ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇలాంటి సంఘ విద్రోహులు ఆటలు ఇక చెల్లవని, ఈ డ్రోన్స్ వల్ల గంజాయి, మద్యం, బైక్ వీలింగ్,తదితర అసాంఘిక శక్తుల ఆటలు కట్టడి చేస్తాం అన్నారు,ఇకమీదట ఎవడు గంజాయి తాగిన,మందు తాగి గొడవలు చేసిన, రాష్ డ్రైవింగ్ చేసిన ఈ డ్రోన్స్, నైట్ విజన్ కెమెరాలతో వారి వాహనాల నెంబర్, వారి అడ్రస్ కొన్నిక్షణాల్లో తెలిసిపో తాయని,ఇక అసాంఘిక శక్తులు, సంఘ విద్రోహులు తోలు తీస్తామన్నారు. అనంతరం కొరియన్స్ నీ శాలువాతో సన్మానించి,పూల హారం వేసి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నరసింగప్ప, సి ఐ రాఘవన్,.జిల్లా ఎస్ బి సి ఐ వెంకటేశ్వర్లు, పెనుకొండ ఎస్ ఐటీ వెంకటేశ్వర్లు,కియా ఎస్సై రాజేష్,పరిగి ఎస్సై రంగడు, రొద్దం ఎస్సై వీరాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యాంధ్ర లక్ష్యంగా..
# వైద్య సాయానికి పేదరికం అడ్డుకాదు
### హరీష్ బాబు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆరోగ్యవంతమైన రాష్ట్ర నిర్మాణం, వైద్య సాయానికి పేదరికం అడ్డుకాకూడ దనే ఉన్నతాశయంతో రాష్ట్ర వైద్య విద్యా శాఖ మంత్రి సత్య కుమార్ ఆదేశాల మేరకు మారుమూలకు గ్రామమైన కొండగట్టుపల్లెలో ఉచిత కార్పొరేట్ స్థాయి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. పేదరికం, నిరక్షరాస్యత, మూఢ నమ్మకాలు, దీర్ఘకాల వ్యాధుల చికిత్స అధిక వ్యయం కావ డం వలన గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేదలు సరైన అవకాశాలు లేక చికిత్స భారంగా తలచి వ్యాధులతో కాలం వెల్లదీస్తున్నారు. అట్టివారికి స్థానికంగా ఉచితంగా వైద్య సేవలు అందించాలన్న మంత్రి సత్య కుమార్ ఆలోచన ఆదేశాల మేరకు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ, వైదేహి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో మంగళవారం కొండగట్టుపల్లి లో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు హరీష్ బాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ ఆరోగ్య సేవలను మరింత విస్తరించ డానికి చర్యలు చేపట్టిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వైద్య సాయం కోరేప్రతి నిరుపేదకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడానికి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కొండగట్టుపల్లిలో నిర్వహించిన విద్యా శిబిరంలో క్యాన్సర్ గుండె వ్యాధులు కీళ్లు ఎముకలు, కిడ్నీ వంటి దీర్ఘకాల వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు, వైద్యసాయం పొందడానికి సుమారు 200 మంది హాజరు కావడం జరిగిందన్నారు. ప్రముఖ వైద్య నిపుణులు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైజాగ్ లో భవానీ బృందం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంది. గ్రామీణులకు వైద్య సాయం అందించారన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, సర్పంచ్ పాపయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు. కొండగట్టు పల్లి లో మెగా వైద్య శిబిర నిర్వహణ, విజయవంతం కావడానికి మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ అంజన్ రెడ్డి. ఓబిరెడ్డి, నాగేంద్ర, మహేష్. తదితరులు కృషి చేశారన్నారు. నిరుపేదలకు లక్షలాది రూపాయలు విలువ చేసి వైద్య సేవలు ఉచితంగా అందించడానికి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగిందన్నారు. గతంలో మోకాళ్ళ నొప్పులతో బాధపడుతున్న వందలాది మందికి ఉచిత వైద్యసాయం అందించడం జరిగిందన్నారు.

## పెనుకొండ బాబయ్య దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున చాదర్ సమర్పించిన మంత్రి సవితమ్మ



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ బాబా ఫక్రోద్దీన్ 753 వ గంధం మహోత్సవం కు ప్రభుత్వం తరు పున ఛాదర్ సమర్పణ అత్యంత వైభవంగా నిర్వహించారు. మంత్రి సవితమ్మతో కలిసి దర్గాకు వచ్చిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పాల్గొన్నారు.మంత్రి సవితమ్మకు, జిల్లా కలెక్టర్ ఏ శ్యాం ప్రసాద్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషాకు పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికిన బాబాయ్య స్వామి దర్గా వంశ పారంపర్య ముతవల్లి తాజ్ బాబా..అడుగడుగున మంత్రి, కలెక్టర్, ఎమ్మె ల్యేకు సవితమ్మకు స్వాగతం పలికిన ముస్లిం మైనారిటీలు, ఫకీర్లు, పెద్ద ఎత్తున భక్తులు ఉన్నారు

# భయమే దొంగగా మారిన సందర్భం!!

## అనంతపురంలో మహిళ సృష్టించిన కృత్రిమ డ్రామా, పోలీసుల దర్యాప్తులో నిజం బట్టబయలు!!




**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్:** అనంతపురం నగరంలో భయంతో, అజ్ఞానంతో ఒక మహిళ సృష్టించిన ,కృత్రిమ దొంగతనం కథ,ఇప్పుడు చర్చనీయాంశం అయింది. తన కుటుంబంలో కలహాలు రాకుండా చూసుకోవాలనే ఉద్దేశంతో ఆమె చేసిన ,కపట నాటకం,పోలీసులను మాత్రమే కాదు, వినేవారినీ ఆశ్చర్యానికి గురిచేసేలా ఉంది.

**పెళ్లికి వెళ్లి 4 తులాల,,బంగారం పోగొట్టుకున్న మహిళ!!**

నగరంలోని ఓ కాలనీలో నివసిస్తున్న మహిళ ఇటీవల తన బంధువుల పెళ్లికి మరో ఊరికి వెళ్లింది. అక్కడ పెళ్లి వేడుకల్లో ఒకేసారి కోలాహలం మధ్య ఆమె మెడలో వేసుకున్న సుమారు 4 ,,తులాల బంగారం కనిపించకుండా పోయింది. అయితే ఈ విషయం ఇంట్లో,ప్రత్యేకంగా భర్తకు,తెలిస్తే తీవ్రంగా ఇబ్బంది అయ్యే పరిస్థితి. అందుకే భయంతో ఏం చేయాలో అర్థం కాక, అసలు బంగారం పోయిందన్న విషయం బయటపడకుండా రోల్డ్ గోల్డ్ చైన్ వేసుకుని రోజులు గడిపింది.

భయం కోపంగా మారి, కపట కథగా మారింది

రోజులు గడుస్తున్నకొద్దీ, అసలు విషయం బయటపడ్డా జరిగే పరిణామాలు భయపెట్టి ఆమెను తీవ్ర మానసిక ఒత్తిడికి గురి చేశాయి. చివరికి ఒక నాటకం సృష్టించాలని తేల్చుకుంది.

సార్%ా% మా ఇంటి వద్ద చెట్టు దగ్గర చెత్త ,తీస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి నా మెడలో ఉన్న బంగారం లాక్కెళ్లారు,అంటూ మహిళ స్వయంగా పోలీసులకు వచ్చి ఫిర్యాదు చేసింది.

పోలీసుల దర్యాప్తులో ఒక్కొక్క క్లూ,నిజం వైపు,ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

సీసీ కెమెరాలు, పరిసరాలు, ఆ సమయానికి మహిళ చెప్పిన ప్రదేశం, ఎవరైనా అనుమానితుల కదలికలు,అన్నింటినీ పోలీసులు నిశితంగా పరిశీలించారు.

**కానీ విచిత్రం ఏమిటంటే**

మహిళ చెప్పిన సమయంలో ఆమె ఆ ప్రదేశంలో కనిపించలేదు.

ఏ అనుమానితుల కదలికలు కనిపించలేదు.

చుట్టుపక్కల వారు కూడా ఎలాంటి ఘటన జరగలేదని చెప్పారు.

దీంతో పోలీసులు ఆమెను స్టేషన్కు పిలిపించి తమదైన పద్ధతిలో ప్రశ్నించగా,ఆమె చివరకు నిజం ఒప్పుకుంది.

సార్ ,భర్తకి తెలిస్తే నా జీవితం నాశనం అయిపోతుంది,

నిజాలు బట్టబయలైపోతున్నాయని గ్రహించిన మహిళ కళ్లలో నీరు తెప్పించుకుంటూ పోలీసులకు అన్నది,

**!!సార్ నేను పెళ్లిలో బంగారం పోగొట్టుకున్నాను**

నా భర్తకి తెలిస్తే ఇంట్లో పెద్ద గొడవ అవుతుంది,నన్ను పంపించేస్తారేమో!!

అందుకే భయంతో అబద్ధం చెప్పా,ప్లీజ్ కేసు పెట్టొద్దు మా కుటుంబాన్ని కాపాడండి సార్, అని కన్నీరు మున్నీరై వేడుకుంది,

**పోలీసులు,విలువైన సమయం వృథా!!**

ఈ నిర్దోషి కు సహాయం చేస్తున్నామనుకుని దర్యాప్తులో గడిపిన గంటలు, చూసిన ఫుటేజీలు, చివరకు ఆ మహిళ అబద్ధం చెప్పిందని నిర్ధారణ కావడంతో పోలీసులు కూడా తలలు పట్టుకునే పరిస్థితి.

ఇలాంటి చర్యల వల్ల మాకు మాత్రమే కాదు, అసలు దొంగతనాల దర్యాప్తుల్లోనూ ఆటంకం కలుగుతుంది” అని పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సామాజిక సందేశం!!**

మహిళ చేసిన చర్య తప్పే అయినప్పటికీ%ా

%ఇది కుటుంబాల్లో భయం, అవగాహన లోపం, పరస్పర నమ్మకం కొరత ఎంతటి సమస్యలకు దారితీస్తుందో చెబుతుంది.

భయం పరిష్కారం కాదు.

**నిజం చెప్పితే సమస్యలు ఉంటాయి**

అబద్ధం చెప్పితే సమస్యలు రెట్టింపు అవుతాయి.

పోలీసులు కూడా ప్రజలకు విజ్ఞప్తి చేశారు,

మీరెప్పుడూ నిజం చెప్పండి. అబద్ధం చెప్పి పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగాన్ని తప్పుదారి పట్టించవద్దు.

# తహసీల్దార్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కళ్యాణ్ చక్రవర్తి

**మడకశిర, మేజర్ న్యూస్ :** మడకశిర మండల తహసీల్దారుగా సోమవారం కళ్యాణ్ చక్రవర్తి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలపై కార్యాలయానికి వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

